తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
01 ఆగష్టు 2026
పేజీలు : 8
Follow :

## వర్షాల నేపథ్యంలో పాఠశాలల్లో అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష

**○ పరిశుభ్రత, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**

**○ డిజిటల్ విద్యా వనరులను వినియోగించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచాలి**

**పెద్దపల్లి,ఆగస్టు 01(జనంసాక్షి) :** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీవీబీ), అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ (యు ఆర్ ఎస్)లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, కేజీబీవీ, యూఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ వర్షాల కారణంగా పాఠశాలలు, వసతి గృహాల్లో ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాములు, తేళ్లు, దోమలు, ఈగలు వంటి వాటి నివారణకు అవసరమైన చర్యలు చేపట్టి విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. అన్ని తరగతి గదులు, వసతి గదులు, వంటగదులు, మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే త్రాగునీటిని ప్రతి 15 రోజులకు ఒకసారి



తప్పనిసరిగా పరీక్షించి (వాటర్ టెస్టింగ్), విద్యార్థులకు నాణ్యమైన, సురక్షితమైన తాగునీరు అందేలా చూడాలని ఆదేశించారు. మండల, గ్రామస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ప్రిన్సిపాల్, స్పెషల్ ఆఫీసర్ నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకొని నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ విద్యా వనరులను పూర్తిస్థాయిలో వినియోగించి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పెంపొందించాలని ఆదేశించారు. విద్యార్థుల ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ ఆర్ ఎస్) నమోదు వంద శాతం పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే విద్యార్థుల హాజరు, విద్యా పురోగతి, ఆరోగ్యం, భద్రత, క్రమశిక్షణ అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి ప్రిన్సిపాల్, స్పెషల్ ఆఫీసర్ తమ విద్యాసంస్థలో ఈ అంశాలన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి లోపాలకు తావులేకుండా సమర్థవంతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఈ.ఓ. శారద , జి.సి.డి.ఓ.కవిత, మల్లేశం,సంబంధిత శాఖల అధికారులు, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, కేజీబీవీ, యూఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్లు, తదితరులు ,పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు నాణ్యతతో నిర్దేశిత

**గడువులో పూర్తి చేయాలి : కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**రాయికల్ జనంసాక్షి :** రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న వీవో భవనం, రాజా నగర్ లోని కల్వర్ట్, వీరాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ ఉండరాదని, నిర్మాణాలన్నీ నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఆగష్టు 31 లోగా పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ కృష్ణ నాగార్జున, ఎంపిడివో చిరంజీవి, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌సబ్

**జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ, ఈ-కేవైసీ, దివ్యాంగుల సంక్షేమం, విద్యాసంస్థల సరఫరాలపై సమీక్ష**

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి ఆగస్టు 1(జనంసాక్షి)** జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ, సంక్షేమ పథకాల అమలు, దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశంలో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. శనివారం

మిగతా 7లో






## ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తరించాలి

**రైతులను చైతన్యపరచడంలో**

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 01 ( జనంసాక్షి) :** జిల్లాలో తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు సమన్వయంతో పనిచేసి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ఒప్పించాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, తక్కువ నీటితో అధిక లాభదాయకమైన పంటల సాగుపై

## ఆగస్టు 15 నాటికి తొలి జత యూనిఫాంలు

**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ తొలి జత యూనిఫాంలు అందించాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పాఠశాల యూనిఫాంల కుట్టింపు, స్వయం సహాయక సంఘాల పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,ఆగస్టు 01(జనంసాక్షి) :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి తొలి జత పాఠశాల యూనిఫాంలను ఆగస్టు 15 నాటికి తప్పనిసరిగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాల యూనిఫాంల కుట్టింపు, పంపిణీ, స్వయం సహాయక సంఘాల

మిగతా 10లో

## కరీంనగర్ లో గల్లీగల్లీని అభివృద్ధి చేస్తా..

**○మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం..**

**○48వ డివిజన్ లో రూ.కోటి, 19వ డివిజన్ లో రూ.97 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్..**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 01 (జనంసాక్షి) :** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని గల్లీగల్లీని అభివృద్ధి చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తానని స్పష్టం చేశారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, పరామర్శలతో బిజీబిజీగా గడిపారు. ఉదయం 9 గంటలకు తన నివాసం వద్దకు వచ్చిన సందర్శకులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్న బండి సంజయ్ ఆ తరువాత 10.30 గంటలకు స్థానిక కార్పొరేటర్లు, బీజేపీ నాయకులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత 48వ డివిజన్ లోని విద్యానగర్ కురుమవాడలో కోటి రూపాయల

వార్తా లోపలి పేజీలో



# ఆరుతడి పంటలతో రైతులకు లాభదాయకం

**చొప్పదండి, ఆగస్టు 1( జనం సాక్షి):** వర్షాభావ పరిస్థితులు దృశ్య రైతులు ఆరు తడి పంటలను సాగు చేస్తే లాభదాయకంగా ఉంటుందని చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో రైతులకుఎల్నినో ప్రభావం - ప్రత్యామ్నాయ పంటలపై ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం వలన మండలంలో వర్షపాతం నమోదు అయినదని గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతులు నాట్లు వేసుకుంటున్నారు కానీ ఈ వర్షపాతం వరి సాగుకు సరిపోదు అని , రైతులు గమనించి వరి సాగు తక్కువగా చేసుకోవాలని వరినాట్లు బదులుగా ఆరుతడి పంటలు, పప్పుదినుసులు వైపు మొగ్గచూపుపాలని తెలిపారు. నీరు తక్కువగా అవసరమయ్యే పంటలు అయినట్టి పెసర,కంది, నూనెగింజ పంటలు, కూరగాయలు లాంటి ఆరుతడి పంటలు వరి పంటకు బదులుగా ప్రత్యామ్నయ పంటలుగా, మరియు సేంద్రియ వ్యవసాయం సాగు పై రైతులు




దృష్టి సారించాలని తెలిపారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి చొప్పదండి మమత , సీఈఓ తిరుపతి రెడ్డి , మున్సిపల్ కౌన్సిలర్లు గుర్రం సుజిత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మారు తిరుపతిరెడ్డి, ఏఈవోలు రమ్య ,జోత్స్న. తదితరులు పాల్గొన్నారు. గ్రామాలలో అవగాహన సదస్సులు. మండలంలోని వెదురుగట్ట రైతు వేదిక , దేశాయ్ పేట, గుమ్లాపూర్, సాంబయ్యపల్లి గ్రామాలలో అవగాహన కార్యక్రమాలలో పాల్గొన్న రైతులకు ఆయా గ్రామాల ఏ ఈ ఓ లు అవగాహన కల్పించారు. ఆయా గ్రామ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిదులు, రైతులు పాల్గొన్నారు.

# మంథని నుండి జేఎన్టీయూ కళాశాలకు బస్సులు నడపండి

**మంథని, ఆగస్టు01, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల రామగిరి మండలం పన్నూరు గ్రామంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ మంథని యూనివర్సిటీ కళాశాలకు మంథని బస్టాండ్ నుండి కళాశాల ప్రారంభ ముగింపు సమయాలకు బస్సులు నడపాలని కోరుతూ కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, సిబ్బంది రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను,మంథని బస్సు డిపో మేనేజర్లను మంథనిలో కలసి వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగాకరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్లకు వాట్సాప్ ద్వారా వినతి పత్రం పంపించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది మాట్లాడుతూ.. మంథని పట్టణం పరిసర ప్రాంతాల నుండి దాదాపు 20 మంది విద్యార్థిని విద్యార్థులు, 25మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇతర సిబ్బంది ఆర్టీసీ బస్సుల ద్వారా సెంట్నరీ కాలనీ పన్నూరు ఎక్స్ రోడ్ వరకు ప్రయాణిస్తున్నామన్నారు. బస్సు దిగిన తర్వాత పన్నూరు ఎక్స్ రోడ్ నుండి కళాశాల వరకు దాదాపు కిలోమీటన్నర దూరం నడవవలసి వస్తుందన్నారు. ఎండాకాలం, చలికాలం, వర్షాకాలంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, మహిళా సిబ్బంది విద్యార్థినీలు నడిచి వెళ్లడం వల్ల సకాలంలో క్లాసులకు, డ్యూటీలకు వెళ్లలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల విద్యార్థులు పడుతున్న బాధలను విద్యార్థులు వారి తల్లిదండ్రులు, సిబ్బంది జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. విష్ణు వర్ధన్ కు వ్యక్తిగతంగా కలిసి చెప్పుకోగా వెంటనే వారి అవస్థలను అర్థం చేసుకున్న ఆయన మంత్రి శ్రీధర్ బాబుకు, ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ మేనేజర్ కు, మంథని బస్ డిపో మేనేజర్ కు వినతి పత్రాలను విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది ద్వారా అందజేయించారు. మంథని నుండి పెద్దపల్లి మార్గంలో వయా జేఎన్టీయూ కళాశాల మీదుగా బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని ఆయన అభ్యర్థించారు.జేఎన్‌టీయూహెచ్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని నుండి గణనీయ సంఖ్యలో విద్యార్థులు, సిబ్బంది మంథనికి, పెద్దపల్లికి తమ రోజువారీ ప్రయాణం కోసం ఆర్టీసీ ప్రజా రవాణాపై ఆధారపడతారని తెలియజేశారు. ప్రస్తుతం, సరైన బస్సు సర్వీసులు లేకపోవడం వల్ల తమ కళాశాల విద్యార్థులు,సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమయాల్లో, క్రమరహిత రవాణా సౌకర్యాలు,



సరిపోని బస్సు షెడ్యూళ్ల కారణంగా విద్యార్థులు, సిబ్బంది కళాశాలకు సమయానికి చేరుకోవడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నారని వీరిలో ఎక్కువ మంది మహిళా సిబ్బంది, విద్యార్థినిలు ఉన్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు.ప్రస్తుతం వారు పన్నూర్ ఎక్స్ రోడ్ వద్ద దిగి, కళాశాలకు చేరుకోవడానికి చాలా దూరం నడుస్తున్నారని ఇది వారికి చాలా కష్టంగా,అసురక్షితంగా మారుతోందన్నారు. కావున ఆర్టీసీ అధికారులు ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కళాశాల విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఈ న్యాయమైన అవసరాన్ని సానుభూతితో పరిగణించి, మీకు వీలైనంత త్వరగా నిర్దేశిత మార్గంలో ఉదయం కళాశాల ప్రారంభ సమయంలో సాయంత్రం కళాశాల విడుదల సమయంలో ఇటు మంథని అటు పెద్దపల్లి మార్గంలో టిజిఎస్ఆర్‌టిసి బస్సు సర్వీసులను క్రమం తప్పకుండా ఏర్పాటు చేయవలసిందిగా ప్రిన్సిపల్ డాక్టర్ బి. విష్ణువర్ధన్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు సింగారపు శివరామకృష్ణ, ఎస్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పెండ్యాల రామ్ కుమార్, చెన్నోజు రమేష్, ఏరువాక శ్రీనివాస్, విద్యార్థులు పెండ్యాల శ్రీనిధి, చిన్నోజు అఖిల సిబ్బంది మాడిశెట్టి లక్ష్మి నారాయణ, చల్ల మనోహర్ రెడ్డి, తిరుపతి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సుందిళ్ల బ్యారేజ్ కరకట్టకు తీవ్ర గండి

### వరద ప్రవాహం పొంచి ఉన్న ముపు

**మంథని, ఆగస్టు 01, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం సిరిపురం వద్ద కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన నిర్మించిన సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ కరకట్ట కోతకు గురై తీవ్ర గండిగా మారుతున్నది. వరద ముప్పు ఉండడంతో మంథని మండలంలోని బెస్తపల్లి, దుబ్బపల్లి, చిల్లపల్లి, సిరిపురం, గుంజపడుగు, ఉప్పట్ల, పోతారం గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. గత ఐదు సంవత్సరాలుగా వరదలు, భారీ వర్షాల ఉధృతితో కరకట్ట పలు చోట్ల కుంగిపోవడంతో పాటు దెబ్బతింటున్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత మరమ్మత్తు పనులు చేపట్టలేదని వారు ఆరోపించారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు బ్యారేజీలోకి చేరితే ప్రస్తుతం బలహీనంగా ఉన్న కరకట్ట పూర్తిగా తెగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు తెలిపారు. అలా జరిగితే బ్యారేజ్ పరిసర ప్రాంతాల్లోని సుమారు 7 గ్రామాలు నీట మునిగే అవకాశం ఉండటంతో పాటు ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో జయశంకర్



భూపాలపల్లి జిల్లాలో జరిగిన మోరంచవాగు ఘటనలాంటి పరిస్థితి ఇక్కడ కూడా తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రమాదం సంభవించే ముందే ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి కరకట్టకు రక్షణ గోడలు నిర్మించడంతో పాటు, శాశ్వత మరమ్మత్తు పనులు చేపట్టి ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడాలని ఆయా గ్రామల ప్రజలు కోరుతున్నారు.

## బుడగ జంగాల కాలనీలో అవగాహన సదస్సు



**ముస్తాబాద్ ఆగస్టు 01 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలోని బుడగ జంగాల కాలనీలో గ్రామాధికారులు ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అర్హతలు నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించి గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ ఆర్ ఎ ఎం జపథకం కింద వచ్చేటువంటి పనులు లబ్ధిదారులు వినియోగించుకోవాలని చెప్పడం జరిగిందిఅందులో భాగంగా బోర్ రీఛార్జ్ ఇంకుడు గుంతలు ఫామ్పౌండ్ మ్యాజిక్ డ్రైనేజీలు మొక్కల పెంపకం ఇంటికో టాయిలెటకమ్యూనిటీ ఇంకుడు గుంతలు నిర్మించుకోవడానికి అవకాశం ఉందని చెప్పడం జరిగింది . ప్రతి ఇంటికి గరిపట్టీలు కట్టుకునేలా ఇంటి రిజిస్ట్రేషన్ కూడా చేసుకునేలా అవగాహన కల్పించడం జరిగింది 3. ప్రతి ఇంటికి కరెంటు మీటరు ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం జరిగిందిప్రతి ఒక్కరూ గ్రామంలో ఇంటి పన్ను నల్ల పన్నులు సక్రమంగా చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరడమైనది ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉండేల పచ్చదనాన్ని ఏర్పరచుకొని వ్యాధులు రాకుండా చూడాలిఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముస్తాబాద్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుచిగురు నరేష్ గ్రామ కార్యదర్శి నవ్య మేడం 8వార్డు మెంబర్ వెంకట్ రెడ్డి విద్యుత్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత తోనే సీజనల్ వ్యాధులు దూరం

### జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి అనిత



**కమాన్ పూర్, ఆగస్టు 01, (జనంసాక్షి) :** పరిసరాల పరిశుభ్రత తోనే సీజనల్ వ్యాధులు దూరమవుతాయని జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి అనిత అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో వర్షాకాలం దృష్ట్యా బావులలో వేస్కొనుటకు ఇంటింటికి బ్లీచింగ్ పౌడర్ పంపిణీ, సానిటేషన్ కార్యక్రమంలో భాగంగా డ్రైనేజ్ ల్లో దోమల మందు స్ప్రే చేశారు. అలాగే వన మహోత్సవం లో భాగంగా జూలపల్లి పెద్ద చెరువు కట్టమీద జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనితా సాయికుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడంతో పాటు ఇంటింటికి మొక్కల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజ మహేందర్, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్వా టీచర్లు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## పేరపల్లిలో ఇంటింటికి మొక్కల పంపిణీ



**కమాన్ పూర్, ఆగస్టు 01,( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంగోని సదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన “వన మహోత్సవం” కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామ ప్రజలకు ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. “ప్రతి ఇంటా ఒక మొక్క -- ప్రతి మనిషికి పచ్చని భవిష్యత్తు” అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని సర్పంచ్ సదయ్య ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, మహిళా సంఘాల సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాలల రక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్



**కరీంనగర్ లీగల్, ఆగస్టు 1, ( జనం సాక్షి)**పాఠశాలల్లో బాలల హక్కుల పరిరక్షణ, భద్రత, సంక్షేమాన్ని నిర్ధారించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ప్రధాన మరియు సెషన్స్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఎస్. శివకుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు “మిషన్ బాల సురక్ష, శిక్షా మరియు న్యాయ--2026” కార్యక్రమంలో భాగంగా జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్‌లో పాఠశాలల చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా నియమితులైన ఉపాధ్యాయులకు శనివారం ఒకరోజు ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, విద్యార్థులతో నిత్యం సన్నిహితంగా ఉండే ఉపాధ్యాయులు పిల్లల్లో కనిపించే ప్రవర్తనా మార్పులను, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తొలిదశలోనే గుర్తించే అవకాశముంటుందని చెప్పారు. బాలలపై వేధింపులు, పోక్సో చట్టం కింద నేరాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సమస్యలను అరికట్టేందుకు ఉపాధ్యాయులకు చట్టాలపై పూర్తి అవగాహన అవసరమని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో భయరహిత, సురక్షిత వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. రాణి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ సమన్వయంతో జరిగిన ఈ శిక్షణలో న్యాయమూర్తులు, నిపుణులు బాలల హక్కులు, ఉచిత న్యాయ సేవలు, పోక్సో చట్టం, బాలల రక్షణకు సంబంధించిన నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే బాలల హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు పోలీసు, మహిళా-శిశు సంక్షేమ శాఖ, చైల్డ్‌లైన్-1098 తదితర శాఖలతో సమన్వయం చేసుకుని తీసుకోవాల్సిన చర్యలను ఉపాధ్యాయులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి డి. వెంకటేష్, ఏసీబీ కోర్టు న్యాయమూర్తి నామ సంతోష్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, డిప్యూటీ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కే. ప్రసాద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, రిసోర్స్ పర్సన్లు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, జిల్లాలోని పాఠశాలల చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు (ఉపాధ్యాయులు) పాల్గొన్నారు.

# జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ ఎన్నికలు ఏకగ్రీవం

## అధ్యక్షుడిగా భాషవేణి మల్లేశం యాదవ్




**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 01 (జనంసాక్షి) :** జిల్లాల పునర్విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల యూనియన్ ఎన్నికలు పూర్తయిన తొలి జిల్లాగా కరీంనగర్ నిలిచిందని, జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్‌కు అధ్యక్ష , ఉపాధ్యక్ష , డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల అధికారి జలాలొద్దీన్ అక్బర్ మాట్లాడుతూ, జిల్లా యూనియన్ అధ్యక్షుడిగా భాషవేణి మల్లేశం యాదవ్, ఉపాధ్యక్షుడిగా చిగుర్ల శ్రీనివాస్ కురుమ ఏకగ్రీవంగా ఎన్నికైనారని, డైరెక్టర్లుగా అగిత రవీందర్, కాల్వ సురేష్, చౌటపల్లి రంజిత్, జిల్లెల్ల పరశురాములు, దాడి ఆంజనేయులు, దాడి సదయ్య, దానే ఒదేలు, బండి మల్లయ్య, ముక్కెర సదానందం, సందవేణి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 14 సంవత్సరాల క్రితం గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించగా, ప్రస్తుతం జిల్లాల పునర్విభజన అనంతరం కరీంనగర్ జిల్లాలో, జిల్లా యూనియన్ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. జూలై 22న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయగా, జూలై 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు నామినేషన్ల ప్రక్రియ కొనసాగిందన్నారు. మొత్తం 21 నామినేషన్లు దాఖలు కాగా, 9 మంది నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో మిగిలిన 12 మంది ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వివరించారు. అనంతరం వారితో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన జిల్లా యూనియన్ అధ్యక్షుడు భాషవేణి మల్లేశం యాదవ్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించిన జిల్లా ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల గ్రామ అధ్యక్షులకు, యాదవ, కురుమ సోదరులకు, కుల పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గొర్రెల పెంపకందారుల సంక్షేమం కోసం అందరి సహకారంతో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ వంశీకృష్ణ, సీనియర్ ఇన్‌స్పెక్టర్ సర్దార్ ప్రీత్‌పాల్ సింగ్ సహకార సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి లింగా రెడ్డిని నూతన కమిటీ సభ్యులు, ఎన్నికల అధికారి మర్యాద పూర్వకంగా కలిసారు.

# అట్టహాసంగా ప్రారంభమైన న్యాయవాదుల క్రీడా పోటీలు



**కరీంనగర్ లీగల్, ఆగస్టు 1 ( జనం సాక్షి)**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల కోసం నిర్వహిస్తున్న క్రీడా పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బెజ్జంకి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోటీలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ, నిత్యం న్యాయవృత్తిలో తీరిక లేకుండా పనిచేసే న్యాయవాదులకు ఇటువంటి క్రీడా పోటీలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు పరస్పర స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బెజ్జంకి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఆగస్టు 1 నుంచి 7 వరకు చెస్, క్యారమ్స్, మ్యూజికల్ చైర్, క్విజ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, బార్ అసోసియేషన్ సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కాగా, పురుషుల క్యారం పోటీలకు హర్జిత్ సింగ్, మహిళల క్యారం పోటీలకు భారతం చంద్రశేఖర్, యాభై సంవత్సరాల లోపు మహిళల మ్యూజికల్ చైర్ పోటీలకు ఉపాధ్యాయుల కరుణశ్రీ ఇన్‌చార్జులుగా వ్యవహరించనున్నారు. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పలువురు న్యాయవాదులు పాల్గొని ఉత్సాహంగా సందడి చేశారు.

# సింగిల్ విండో చైర్మన్ కి సన్మానం

**చొప్పదండి, ఆగస్టు1( జనం సాక్షి):** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్గా నియామకమైన ఇప్ప శ్రీనివాస్ రెడ్డినిచొప్పదండి మండల ట్రస్మా అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి ,నాయకులు పెరుమండ్ల గంగయ్య ,ప్రవీణ్ ,దేవానంద్, లక్ష్మారెడ్డి, ఆనం దండ్డి,రవికుమార్,రత్నాకర్, నవీన్ కుమార్‌తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ముత్తారం ఆగస్టు 01(జనంసాక్షి) :** గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పోతారం సర్పంచ్ ఊట్ల చరణ్ సూచించారు. శనివారం ముత్తారం మండలం పోతారం గ్రామంలోని వాడవాడాన, డ్రైనేజీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశుభ్రమైన పరిసరాల ద్వారానే సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త మల్యాల శోభ, ఆశా వర్కర్ కోటగిరి జోష్ణ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉద్యోగుల ఆందోళన

**ఇల్లంతకుంట,ఆగస్టు 1(జనంసాక్షి )**తెలంగాణ గ్రామీణాభివృద్ధి ఉద్యోగుల సంక్షేమ సంఘం (వీబీ-గ్రామ్ జి జేఏసీ) పిలుపు మేరకు ఇల్లంతకుంట మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట శనివారం ఉద్యోగులు పోస్టర్లతో నిరసన వ్యక్తం చేశారు.వేతన స్కేలు అమలు,పదోన్నతులు,సర్వీసు సీనియారిటీ ఖరారు,కార్యాలయ సిబ్బందికి అదనపు నెలవారీ నగదు రూ.5 వేలకు,క్షేత్రస్థాయి ఉద్యోగుల ప్రయాణ భత్యాన్ని రూ.6 వేలకు పెంచడంతో పాటు గ్రాట్యుటీ,ఈపీఎఫ్,ఆరోగ్య పథకం అమలు సహా 12 డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.లేనిపక్షంలో పెన్‌డౌన్,ధర్నా,షట్‌డౌన్ వంటి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ పులి చంద్రయ్య,టిఏలు శ్రీనివాస్,పుష్పలత,కరుణాకర్,హరీష్ కుమార్,సిఓలు తబిత,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగి లో ఖాళీగా వ్యవసాయ అధికారి పోస్టు

## రైతుల అవస్థలు




**రుద్రంగి ఆగస్టు 1 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం రుద్రంగి మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి పోస్టు గత కొంత కాలంగా ఖాళీగా ఉంది. ఇక్కడ పని చేస్తున్న వ్యవసాయ అధికారి కొద్ది రోజుల క్రితం బదిలీపై వెళ్లడంతో ఆ స్థానంలో అధికారులు ఇంతవరకు ఎవరినీ నియమించలేదు కాగా ఇక్కడ పనిచేస్తున్న ఏఈవో లే రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుతం వేములవాడ వ్యవసాయ అధికారిని ఇన్చార్జ్ ఏవోగా పెట్టడం వల్ల పంటలపై రుద్రంగి రైతులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు రైతులు తెలిపారు. అసలే ఎల్ నీ నో ప్రభావంతో వర్షాలు కురవక ప్రభుత్వం ఆరుతడి పంటలను వేయాలని చూసిస్తున్న, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు, ఎరువులు, పంటల సలహాల కోసం మండల కేంద్రానికి వస్తున్నా అధికారి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతు భరోసా, పంట నష్టం, పంటల బీమా, రైతు వేదిక సమావేశాలకు సంబంధించి సరైన సమాచారం అందక రైతులు అయోమయంలో ఉన్నారు.వెంటనే రుద్రంగి మండలానికి శాశ్వత వ్యవసాయ అధికారిని నియమించి రైతులను ఆదుకోవాలని రైతులు, ప్రజా ప్రతినిధులు జిల్లా వ్యవసాయ అధికారిని కోరుతున్నారు.

# మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న ఉద్యోగులు



**ముస్తాబాద్ ఆగస్టు 01 (జనం సాక్షి )**విబీజీ రాంజీ జీ ఉద్యోగులు మూడు నెలల నుండి జీతాలు లేక కుటుంబాన్ని పోషించక ఇబ్బందులకు గురవుతూ ఓపిక నశించి ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ లచాలీచాలని జీతాలతో కాలం వెలదీస్తున్న కనీసం నెల నెలకు రాకుండా మూడు నెలలకు ఒకసారి జీతాలు రావడం వలన కుటుంబం పోషించలేక ఇబ్బందుల గురవుతున్నాం కేంద్ర ప్రభుత్వం జీతాలు నెల నెలకు అందించి స్కేల్ జీతం ఇవ్వాలి ప్రభుత్వ ఉద్యోగాలు లాగా మమ్మల్ని గుర్తించాలి. మంత్రి సీతక్క కూడా ఎన్నోసార్లు వినతి పత్రం ద్వారా మా సమస్యలను తెలపడం జరిగింది ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రి సీతక్క వెంటనే స్పందించి పెంచిన జీతాలు అమలు చేయాలి నెల నెల అచ్చే విధంగా కృషి చేయాలి ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీఓ ఆనంద్ కుమార్, సాయి కిరణ్ శ్రీనివాస్ చందు ఉద్యోగస్తులు పాల్గొన్నారు

# బీజేపీ మోర్చా జిల్లా కార్యదర్శిగా ఎక్కాల దేవి ,జమున చంద్రం యాదవ్ నియామకం




**గంభీరావుపేట ఆగస్టు 01 జనం సాక్షి;** బీజేపీ మోర్చా జిల్లా కార్యదర్శిగా గంభీరావుపేట మండలానికి చెందిన ఎక్కాల దేవి జమునచంద్రంను నియమించిన , జిల్లా మోర్చా అధ్యక్షురాలు అన్నపూర్ణ మరియు జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపికి ఎక్కాల దేవి యమునా చంద్రం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా మూర్చ అధ్యక్షురాలు అన్నపూర్ణ, జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# ఆదివారాహస్వామిని దర్శించుకున్న మంథని సీఐ



**కమాన్‌పూర్, ఆగస్టు 01, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ ఆదివారహ స్వామి స్వామి ఆలయాన్ని మంథని సీఐ బుద్దే స్వామి శనివారం సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న సీఐ దంపతులకు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం అనంతరం శాలువాతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ ఎస్సై కొట్టె ప్రసాద్, ఆలయ డైరెక్టర్లు రాజన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అ ధ్యక్షులురెబల్ రాజు ,నాయకులు కోలేట ి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కౌన్సిలర్, అధికారులు, మున్సిపల్ సిబ్బంది

## కరీంనగర్ లోని వృద్ధాశ్రమానికి వృద్ధుడి తరలింపు



**హుజురాబాద్, ఆగస్టు 1 (జనం సాక్షి )**మానవత్వం ఇంకా బతికే ఉందనడానికి నిదర్శనంగా స్థానిక కౌన్సిలర్, అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి ఓ వృద్ధుడి ప్రాణాలు కాపాడారు. హుజూరాబాద్ పట్టణంలోని కేసీ క్యాంప్ సమీపంలో కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారి పక్కన గత రెండు రోజులుగా ఓ గుర్తు తెలియని వృద్ధుడు అచేతన స్థితిలో పడి ఉన్న సంఘటన శనివారం స్థానికంగా కలకలం రేపింది. రహదారి పక్కన అత్యంత దీనావస్థలో పడి ఉన్న సదరు వృద్ధుడిని గమనించిన స్థానికులు, ఆయన ఆకలితో అలమటిస్తున్నాడని గ్రహించి ఆహారం, నీరు అందించారు. అనంతరం పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకుని వెంటనే సమాచారం అందించారు. స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక కౌన్సిలర్ ఇల్లందుల సమ్మయ్య, జీపీఓ శ్రీలత, ఐసీడీఎస్ సూపర్వైజర్ రమ్యలు సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. వృద్ధుడినుంచివివరాలుసేకరించేందుకుతీవ్రంగాప్రయత్నించినప్పటికీ, ఆయన మాట్లాడలేక కేవలం సైగలు మాత్రమే చేస్తుండటంతో ఆయన మూగవాడై ఉంటాడని అధికారులు అనుమానిస్తున్నారు. వృద్ధుడి వయస్సు సుమారు 60 సంవత్సరాలు గా ఉంది. తెల్లటి గడ్డం, ఒక కంటిలో పూత వచ్చి ఉంది. గీతల చొక్కా, జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడ ు.వృద్ధాశ్రమానికి వృద్ధుడి తరలింపు :పరిస్థితిని పరిశీ లించిన అధికారులు వెంటనే 108 అత్యవసర వాహనానికి సమా చారం అంది ంచారు. మున్సిపల్ సిబ్బంది సహకారంతో వృదు ్ధడిని సురక్షితంగా హుజూరాబాద్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి మెరుగైన ప్రాథమిక చికిత్స అందించారు. ఆసుపత్రిలో చికిత్స పూర్తయిన అనంతరం, సదరు వృద్ధుడికి శాశ్వత నీడ కల్పించేందుకు గాను కరీంనగర్ లోని వృద్ధాశ్రమానికి తరలించనున్నట్లు ఐసీడీఎస్ సూపర్వైజర్ రమ్య తెలిపారు. వృద్ధుడి ఆచూకీ తెలిసిన వారు లేదా ఆయన బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే స్థానిక అధికారులను గానీ, ఐసీడీఎస్ సిబ్బందిని గాని సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆపదలో ఉన్న వృద్ధుడిని చూసి సమయానికి స్పందించి ఆసుపత్రికి తరలించిన కౌన్సిలర్ సమ్మయ్య, అధికారులు, మున్సిపల్ సిబ్బందిని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

# జులైలో లక్ష్యానికి మించి బొగ్గు ఉత్పత్తి

## జీఎం తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్



**యైటింక్లైన్ కాలనీ, ఆగస్టు 1:** సింగరేణి ఆర్జీ-2 ఏరియా జులై నెలలో నిర్దేశించిన లక్ష్యానికి మించి బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్‌లో విశేష పురోగతి సాధించిందని ఆర్జీ-2 జనరల్ మేనేజర్ తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, జులై 2026 నెలకు నిర్దేశించిన 6,00,500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 7,62,275 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు వెల్లడించారు. అలాగే జులై నెలలో 7,61,699 టన్నుల నెట్ బొగ్గు డిస్పాచ్ చేయడంతో పాటు 136 రేకుల ద్వారా బొగ్గు రవాణా పూర్తి చేసినట్లు తెలిపారు. 2026--27 ప్రోగ్రెసివ్ ఇయర్‌లో ఇప్పటివరకు మొత్తం 27,63,666 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామని, ఇది నిర్దేశిత లక్ష్యంతో పోలిస్తే 104 శాతం పురోగతిగా ఉందన్నారు. అదే విధంగా 33,08,015 టన్నుల నెట్ డిస్పాచ్ చేసి 612 రేకుల ద్వారా బొగ్గు రవాణా పూర్తి చేసినట్లు వివరించారు.
సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ సాధించాలని ఉద్యోగులకు సూచించిన జీఎం, ముఖ్యంగా వర్షాకాలంలో అప్రమత్తంగా ఉంటూ అన్ని భద్రతా జాగ్రత్తలు పాటించాలని పిలుపునిచ్చారు.

# మల్లాపూర్ లో మహిళా గ్రామ సభ



**మల్లాపూర్ ఆగస్టు 01( జనం సాక్షి)** మండల కేంద్రం లో శనివారం మహిళా గ్రామసభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళల సంక్షేమం, భద్రత, విద్య, ఆరోగ్యం, ఆర్థిక సాధికారత తదితర అంశాలపై చర్చించారు. తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి , కార్యదర్శి గూరుడు శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి వార్డు సభ్యురాలు అల్లె లత,కదుర్క లక్ష్మి,మహమ్మద్ షబ్బీర్,కొంపల్లి రాకేష్,భుక్యా శేఖర్,అంగన్వాడీ టీచర్ లు,ఆశ కార్యకర్తలు, మహిళా సమాఖ్య సంఘం సభ్యులు,ఏ.వీ.ఆర్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాతికేళ్ల ఉద్యోగానికి పట్టాభిషేకం

## విష్ణువర్ధన్ రాజుకు ఘన సన్మానం



**మల్లాపూర్, ఆగస్టు01(జనంసాక్షి)**మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన గణపతి విష్ణు వర్ధన్ రాజ్ విద్యుత్ సంస్థ లో వివిధ సబ్ స్టేషన్ లలో ఆపరేటర్ గా గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ 327 కార్మిక సంఘం యూనియన్ నాయకులు ఘన సన్మానం చేశారు అనంతరం 327 యూనియన్ అధ్యక్షులు హరిప్రసాద్ మాట్లాడుతూ విష్ణువర్ధన్ వివిధ సబ్ స్టేషన్లలో అంకితభావంతో విధులు నిర్వహించి రైతులకు వినియోగదారులకు సేవలందించడంలో సఫల మయ్యారని పై అధికారుల మన్ననలు పొందాడని తోటి ఉద్యోగులతో స్నేహంగా ఉండేవాడని రాబోయే రోజుల్లో మరింత అంకితభావంతో విధులు నిర్వహించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని వారు పేర్కొన్నారు ఉత్తమ ఉద్యోగిగా వినియోగదారులకు సేవలు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి వేణుగోపాల్ నరహరి జలపతి శివ లక్ష్మణ్ వెంకటేష్ దిలీప్ శ్రీనివాస్ దేవేందర్ రాజు విష్ణు తదితరులు పాల్గొన్నారు

# అమ్మ పాలు అమృతం

## సర్పంచ్ కనుముల వెంకటేష్



**మల్లాపూర్,ఆగస్టు01(జనంసాక్షి)** మండలంలోని వెంకట్రావుపేట గ్రామపంచాయతీ ఆవరణంలో అంగన్వా డి టీచర్స్ ఆధ్వర్యంలో ఆగస్టు మాసంలో ప్రతి ఏటా నిర్వహించే తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల వారోత్సవాలు ఘనంగా శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కనుముల వెంకటేష్ మాట్లాడుతూ శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు రోగ నిరోధక శక్తి పెంపొందించడానికి తల్లిపాలు ఎంతగానో దోదపడతాయని అన్నారు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి వివరించారు అనంతరం వచ్చిన గర్భిణీ స్త్రీలకు.బాలింతలకు బాలామృతం కోడిగుడ్లు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట గంగారెడ్డి,పంచాయతీ కార్యదర్శి సురేష్, ఎం ఎల్ హెచ్ పి శైలజ ఏఎన్ఎం కోమల.అంగన్వాడి సంధ్యారాణి జమున పద్మావతి. ఆశా కార్యకర్తలు శారద రాణి పాలక వర్గ సభ్యులు గర్భిణులు బాలింతలు పిల్లలు ప్రజలు పాల్గొన్నారు

## హిమ్మత్ నగర్ ప్రభుత్వ పాఠశాల ఎంపీ యుపిఎస్

### నవోదయ కోచింగ్ ప్రారంభించిన సర్పంచ్ జడల శ్రీకాంత్



**వీణవంక ఆగస్టు 1 (జనంసాక్షి)**
వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో ఎంపీ యుపిఎస్ ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నూతనంగా నవోదయ కోచింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నవోదయ కోచింగ్ మెటీరియల్,నూతనంగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్,కాపీ రైటింగ్,డైరీ,హిందీ టెస్ట్ బుక్ తల్లిదండ్రుల సహకారంతో అందించడం జరిగింది. అనంతరం కొండపాక గ్రామం నుంచి వస్తున్నటువంటి 9మంది విద్యార్థులకు ఆటో సౌకర్యం కూడా తల్లిదండ్రుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం రోజున ఆటోను ముఖ్య అతిథి హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ జండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూఈ విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు నవోదయ కోచింగ్ ఇచ్చి సీటు సాధించడమే ధ్యేయంగా చదువు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్,ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్,వార్డు సభ్యులు దాసరి రమేష్,చిలువేరి రమేష్,కుమ్మరి శంకర్,మిరెళ్ళ కొమురయ్య,మహిళా గ్రూప్ సిఎ మౌనిక,సీనియర్ ఉపాధ్యాయులు వేణు,రజిత ప్రియాంక,తోపాటు ఆయమ్మ రాధమ్మ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడి మృతి..

**ముత్తారం, ఆగస్టు 1 (జనంసాక్షి):**
ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన తోడేటి ప్రశాంత్ (33) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఆయనకు అకస్మాత్తుగా గుండె పోటు రావడంతో కన్నుమూశాడు. ప్రశాంత్ మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతుడికి భార్య, మూడేళ్ల కుమార్తె ఉన్నారు. ఆయన మృతిపట్ల గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేశారు.





## ఆర్జీ-2 జీఎంగా తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ బాధ్యతల స్వీకరణ

**యైటింక్లైన్ కాలనీ , ఆగస్టు 1 (జనంసాక్షి):**
సింగరేణి ఆర్జీ-2 ఏరియా నూతన జనరల్ మేనేజర్‌గా తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు సింగరేణి కార్పొరేట్ కార్యాలయంలో జీఎం (ఎస్టేట్)గా విధులు నిర్వహించిన ఆయనను యాజమాన్యం ఆర్జీ-2 ఏరియా జీఎంగా నియమించింది. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆర్జీ-2 ఏరియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు పూలదండలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయాలను సందర్శించిన లక్ష్మణ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, భద్రతాయుత ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ఉద్యోగులు, కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేస్తే ఆర్జీ-2 ఏరియాను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలపగలమని" అన్నారు. అలాగే యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను విజయ వంతంగా పూర్తి చేయడానికి అందరి సహకారం అవసరమని ఆయన పిలుపునిచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే కోరికంటి చందర్ వ్యాఖ్యలు అవాస్తవం

### యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్



**యైటింక్లైన్ కాలనీ , ఆగస్టు 1 (జనంసాక్షి):**
మాజీ ఎమ్మెల్యే కోరికంటి చందర్ నియోజకవర్గ అభివృద్ధిపై చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ విమర్శించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ, కూల్చివేతల అంశంపై మాజీ ఎమ్మెల్యే గత రెండేళ్లుగా ఒకే విధమైన ఆరోపణలు చేస్తున్నప్పటికీ ప్రజలు వాటిని నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు యూత్ కాంగ్రెస్ సిద్ధంగా ఉందని, మాజీ ఎమ్మెల్యే కోరికంటి చందర్ అందుకు తగిన వేదిక, సమయాన్ని నిర్ణయించాలని ఇరికి మహేష్ సవాల్ విసిరారు.  ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ యూత్ టౌన్ ప్రెసిడెంట్ బాదే దశరథ్ ధోని పాల్గొన్నారు.

## విలాసాగర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

### ఇంకుడుగుంతలు, ఐమాస్ లైట్లు, పశువుల పాకల చెక్కుల పంపిణీ

**బోయిన్ పల్లి ఆగస్టు 01 (జనం సాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో శనివారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో భూగర్భ జలాల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఇంకుడుగుంతల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని మూడో వార్డులో అర్హులైన లబ్ధిదారులకు ఐమాస్ లైట్లను పంపిణీ చేశారు. ఈ లైట్లతో గ్రామంలో మెరుగైన వెలుతురు సౌకర్యం కల్పించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. అలాగే పశుసంవర్ధక రంగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో పశువుల పాకల నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ ఏనుగుల కనకయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొత్తూరి శైలజ, వార్డు సభ్యులు దమ్మ వెంకటరమణ, జోగు శంకర్, గంగాధర్ శ్రీకాంత్, దయ్యాల రేణుక, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్, కల్లెపెల్లి సతీష్, సాగరం కనకయ్య, మండల అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## రాఘవపేట గ్రామంలో గ్రామ సభ నిర్వహణ

**మల్లాపూర్ ఆగస్టు 01(జనంసాక్షి)**
రాఘవపేట గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో కూడిన ప్రణాళికలను రూపొందించేందుకు గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్  పై రాఘవపేట గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజల సూచనలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వర్షాభావ పరిస్థితులు, ఎల్-నినో ప్రభావం వల్ల ఏర్పడే నీటి కొరతపై చర్చించి, వ్యవసాయం, తాగునీటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని కోరారు. వర్షాకాలంలో దోమల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా, కలరా వంటి వ్యాధులు రాకుండా ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూడాలని, పరిశుభ్రత పాటించాలని, వేడి ఆహారం తినాలని ఆరోగ్య సూచనలు చేశారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.  ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయక్ వార్డు సభ్యులు ఇడగొట్టి లస్మయ్య, అమీనొద్దీన్, మాధం సాగర్, మామిడి లక్ష్మీ నర్సయ్య, చిట్యాల సుశీల నర్సయ్య, రాం మరియు వ్యవసాయ, హెల్త్, విద్యా, విద్యుత్, అంగన్వాడీ శాఖల అధికారులు నాయకులు కిరణ్,బండి కమలాకర్, రాజు కుమార్ పాల్గొన్నారు.



## పోలీస్ యాక్ట్ అమలు: ఎస్సై జ్యోతి

**ముస్తాబాద్ ఆగస్టు 01 (జనంసాక్షి)**



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (ఆగస్ట్ 1వ తేది నుండి 31 వరకు) పాటు మండల వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్సై జ్యోతి తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటిధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు ,ర్యాలిలు, పబ్లిక్మీటింగ్లు, సభలు, సమావేశాలు నిర్వహించ రదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి మండల ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## తల్లిపాల వారోత్సవాలు

**ముస్తాబాద్ ఆగస్టు 01 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో అంగన్వాడి సూపర్వైజర్ అనూష ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ప్రోగ్రాం నిర్వహించారు సందర్భంగా మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు పాలు  పోషకాలు వుంటాయి కాబట్టి ఆరోగ్యంగా శిశు ఆరోగ్యం గా ఉంటాడు దబ్బపాలు ముందు, కాదు తల్లిపాలు ముందు చిన్నారు చాలా బలంగా ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హాయ్ అమ్మలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వరద కాలువ నీరు విడుదల

## రైతుల సంతోషమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

కథలాపూర్ ఆగస్టు 1 ( జనం సాక్షి )



వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మేడిపల్లి భీమారం మండలాల తో పాటు బాల్కొండ నియోజకవర్గానికి చుట్టుపక్కల ప్రాంతాల రైతులకు ఉపయోగపడే వరద కాలువకు నీటిని విడుదల చేసిన సందర్భంగా కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున వరద కాలువ వద్దకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు చేరుకొని ప్రభుత్వం రైతులు వరి సాగు చేసే కాలంలో వరద కాలువ నీటిని అందిస్తున్న సందర్భాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, రాష్ట్ర పిసిసి కార్యవర్గ సభ్యుడు తోట్ల అంజయ్య మాట్లాడుతూ,, కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాతి అని ఉచిత విద్యుత్ ను అందించడంతోపాటు వరద కాలువ లాంటి వరప్రదాయిని ని మన తెలంగాణ ప్రాంతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నాడే ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిర్మించారని దాని ద్వారా ఇప్పుడు వర్షాభావ పరిస్థితులలో కూడా రైతులకు మేలు జరుగుతుందని, అయితే కొన్నిసార్లు ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నంలో భాగంగా లేనిపోని అపోహలు ప్రజలలో సృష్టిస్తున్నారని వాటిని ప్రజలు ముఖ్యంగా రైతులు పట్టించుకోవాల్సిన అవసరం లేదని రాష్ట్రంలో 60 నుంచి 70 సంవత్సరాల కాలం వయస్సు గల ప్రాజెక్టులు అన్ని కూడా ఇప్పటికి చెక్కుచెదరకుండా ఉండి రైతులకు వరప్రదాయినులుగా ఉన్నాయని అయితే ప్రపంచంలోనే చెప్పుకోదగ్గ భారీ ప్రాజెక్టు అని కాళేశ్వరాన్ని తమ సొంత తెలివితేటలతో అత్యధిక వ్యాయామంతో నిర్మిస్తున్నామని చెప్పిన కల్వకుంట్ల ఫ్యామిలీ ఆ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన కొద్ది రోజులకే నాణ్యత లోపం ధన దోపిడీ వల్ల కృంగిపోవడంతో బిఆర్ఎస్ నాయకులు అట్టి కాళేశ్వరాన్ని కూలేశ్వరం చేసి దానిని కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో ఎన్నో అబద్ధాలు ఆడుతున్నారని వాటన్నిటినీ కూడా ప్రజలు గమనిస్తూనే ఉన్నారని , కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గాని రైతులకు సన్న వడ్లకు క్వింటాలుకు 500 బోనస్ మరియు అన్ని రకాల పంటలకు మార్కెట్ కల్పిస్తూ కొనుగోలు చేస్తున్న ప్రక్రియను చూసి రైతులు వ్యవసాయాన్ని ఒక పండగల భావిస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అలాగే వారు మాట్లాడుతూ ఒక టీఎంసీ నీటిని విడుదల చేయాలని, మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరడం జరిగిందని వెంటనే స్పందించిన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి వరద కాలువకు ఎల్లంపల్లి నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడంతో అధికారులు నిన్న రాత్రి విద్యుత్ అధికారుల సమన్వయంతో శనివారం ఉదయం ఎల్లంపల్లి నీటిని రాంపూర్ పంప్ హౌస్ ద్వారా విడుదల చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్, సీనియర్ నాయకుడు వెలిచాల సత్యనారాయణ, ఏ ఎం సి వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు యండి రేహన్, సోషల్ మీడియా వారియర్ పబ్బ శ్రీనివాస్, గడ్డం స్వామి రెడ్డి, ఎండి మోబిన్,ఏ ఎం సి డైరెక్టర్లు వాకిటి రాజారెడ్డి,మండల్ కాంగ్రెస్ యూత్అధ్యక్షుడుఅంబటిరాధాకృష్ణలింగారావు, శంకర్, లోక నర్సారెడ్డి, గడ్డం చిన్నారెడ్డి, అంగ మహేష్, తిరుపతి రెడ్డిలతోపాటు మండలంలోని పలువురు రైతులతో పాటు మండల మరియు గ్రామస్థాయిలలో ఆయా శాఖలలో పలు హోదాలు కలిగిన సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రత్యేక ఉచిత యూరాలజీ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి

హుజురాబాద్, ఆగస్టు1(జనం సాక్షి) : ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ ఎస్ఎస్ఆర్ హాస్పిటల్, కొత్తపేట వరంగల్ ఆధ్వర్యంలో ఈ నెల 3, 4, 5 తేదీల్లో ప్రత్యేక యూరాలజీ క్యాంప్ ను నిర్వహించనున్నట్లు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యూరాలజిస్ట్ డా. జి మోహన్ చంద్ ఆధ్వర్యంలో అత్యాధునిక పరీక్షలు, నిపుణుల వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. మూత్రం సమయంలో మంట, తరచుగా మూత్రం రావటం, మూత్రంలో రక్తం కనిపించడం, కిడ్నీ/ వెన్ను నొప్పి, కిడ్నీలో రాళ్ళు, మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు, ప్రోస్టేట్ గ్రంధి పెరుగుదల సమస్య సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ క్యాంప్ లో ప్రత్యక్షంగా పరీక్షించి, వ్యాధి తీవ్రతను అంచనా వేసి అవసరమైన చికిత్సపై సమగ్ర సలహాలు అందించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించబడుతుంది. కిడ్నీ సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకోవడం ద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. మరిన్ని వివరాలకు: 94598 75555 సంప్రదించాలని తెలిపారు.

## కరెంట్ షాక్ బాధితుడు, మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కేకే మహేందర్ రెడ్డి



గంభీరావుపేట, ఆగస్టు 01 (జనం సాక్షి); సిరిసిల్ల నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి శనివారం గంభీరావుపేట మండలంలో పర్యటించి, ఇటీవల కరెంట్ షాక్కు గురైన మల్యాల రాజు వీర్ ఆరోగ్య పరిస్థితిని పరామర్శించారు. అనంతరం ఇటీవల మరణించిన కోట లింగం కుమారుడు అనిల్ యాదవ్, కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన కేకే మహేందర్ రెడ్డి, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, బాధితులు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. వీరితోపాటు గంగి స్వామి, హమీద్, అక్క పెళ్లి బాలయ్య, వేషాల వెంకటి, పాపగారి రాజు, లింగన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ ఉన్నారు.



## సర్పంచి మల్లుగారి పద్మ చేతుల మీదుగా బోరు మోటర్ ప్రారంభం...

గంభీరావుపేట, ఆగస్టు 01 జనంసాక్షి; ప్రజల దాహం తీర్చే లక్ష్యంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎమ్మార్సీ బిల్డింగ్ వద్ద దాదాపు మూడు లక్షల రూపాయలతో బోరు మోటారు సర్పంచ్ మల్లు గారి పద్మ ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు వారు మాట్లాడుతూ(గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపర్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన బోరు మోటరు ఉపయోగపడుతుందనిఈ సందర్భంగా సర్పంచి , గ్రామంలో తాగునీటి సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, రెడ్డి మల్ల రాజనర్సు, సుంకరి ప్రశాంత్, దేవసాని కృష్ణ, గ్యార దేవరాజు, ఎగదండి అర్జున్, ఎగదండి స్వామి, హాస్టల్ వార్డెన్ గాదం భూదేవి, ఏఎన్ఎంలు విజయ, ఆశాలు జ్యోతి లహరి రాణి విజయ ప్రజాప్రతినిధులు పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.



## తల్లిపాల వారోత్సవాలు

కథలాపూర్ ఆగస్టు 1 (జనం సాక్షి) కథలాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ న్యావనంది శేఖర్, ఉపసర్పంచ్ చెట్ పల్లి ప్రసాద్,ఎంపీడీఓ శంకర్ వార్డ్ సభ్యులు దేవేందర్, లాస్మయ్య, వాణి సూపర్వైజర్ హైమది బేగం అంగన్వాడీ టీచర్లు శారద, రాజేశ్వరి, జలజ,ఆశా వర్కర్లు దేవిక,దివ్య, సుమలత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పీఆర్సీ ప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయుల నిరీక్షణకు ముగింపు పలకాలి

## టీటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలంపెల్లి ఆదర్శన్ రెడ్డి



హుజురాబాద్, ఆగస్టు 1(జనం సాక్షి) : రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలంపెల్లి ఆదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారంహుజురాబాద్‌లో జరిగిన తెలంగాణ టీచర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తమ న్యాయమైన హక్కుల కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నప్పటికీ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వేతన సవరణ సంఘం (పిఆర్ సి) నివేదికను వెంటనే ప్రకటించి, ఎలాంటి జాప్యం లేకుండా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలు, జీవన వ్యయం కారణంగా ఉద్యోగులు, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేసి, వాటి బకాయిలను చెల్లించాలని కోరారు.అలాగే ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్, సరెండర్ లీవ్, ఇతర పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, కమ్యుటేషన్ తదితర బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని కోరారు.

317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, జీవో కారణంగా నష్టపోయిన ఉపాధ్యాయులకు కొంత ఉపశమనం కలిగించేలా ప్రభుత్వం జీవో 190ను అమలు చేయాలని ఆదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.317 జీవో అమలుతో స్థానికత, కుటుంబ పరిస్థితులు, ఇతర కారణాల వల్ల అనేక మంది ఉపాధ్యాయులు తమ స్వస్థలాలకు దూరంగా వెళ్లాల్సి వచ్చిందని, దీంతో వారు మరియు వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

317 జీవో బాధిత ఉపాధ్యాయుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి, జీవో 190ను అమలు చేయడం ద్వారా వారికి వీలైనంత మేరకు ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులతో విస్తృతంగా ఒప్పందాలు కుదుర్చి ఉద్యోగులు, పెన్షనర్లకు క్యాష్‌లెస్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టులు భర్తీ చేసి విద్యారంగాన్ని బలోపేతం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, పదోన్నతులు, బదిలీలను క్రమం తప్పకుండా నిర్వహించాలని కోరారు. పాఠశాలలకు కాంపోజిట్ గ్రాంట్లు, నిర్వహణ నిధులు, ఇతర గ్రాంట్లను సకాలంలో విడుదల చేయాలని, ఉపాధ్యాయులపై ఉన్న విద్యేతర పనుల భారాన్ని తగ్గించి పూర్తిస్థాయిలో బోధనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో హుజురాబాద్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దానంపల్లి శ్రీనివాస్, మోర రాజేందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాళ్ల తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు పత్తెం శ్రీనివాస్ మండల కార్యవర్గ సభ్యులు యం. సుధాకర్, యస్ రాజేందర్, జి.ప్రదీప్ రెడ్డి, యస్ స్వర్ణలత దేవి, యస్. విజయలత, జి. రాధిక తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ ఫీజుల పేరుతో వసూళ్లు,లిటిల్ స్కాలర్ హై స్కూల్ పాఠశాలలో విద్యార్థి సంఘాల ఆందోళన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (జనంసాక్షి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్ హైస్కూల్‌లో అడ్మిషన్ ఫీజుల పేరుతో విద్యార్థుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ పలు విద్యార్థి సంఘాలు శనివారం ఆందోళన నిర్వహించాయి. అనంతరం పాఠశాలలో పుస్తకాలు విక్రయిస్తున్న గదిని సీజ్ చేయించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, అడ్మిషన్ పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి రూ.4 వేల చొప్పున మొత్తం సుమారు రూ.6 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. ఈ మొత్తాన్ని వెంటనే సంబంధిత విద్యార్థులకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు.ఫీజుల వివరాలపై తల్లిదండ్రులు ప్రశ్నిస్తే పాఠశాల ప్రిన్సిపల్ స్వాతిప్రియ దురుసుగా వ్యవహరిస్తున్నారని, ఈ ఫీజులన్నీ డీఈఓ ఆదేశాల మేరకే వసూలు చేస్తున్నామని చెబుతున్నారని పేర్కొన్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని, లేకపోతే అధికారులు యాజమాన్యంతో కుమ్మక్కయ్యారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని



అన్నారు.అలాగే పాఠశాలలో గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అయితే విద్యార్థులకు అవసరమైన ఆటస్థలం, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని విమర్శించారు. అర్హత కలిగిన ఉపాధ్యాయుల స్థానంలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన వారితో బోధన నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ, దీనిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పాఠశాల యాజమాన్యం వెంటనే అడ్మిషన్ ఫీజులను తిరిగి చెల్లించి, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్‌ను తొలగించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించాయి.ఈ ఆందోళనలో బీవీఎం జిల్లా అధ్యక్షుడు జీవీఎం విట్టల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సురేష్, ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు చరణ్, విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు వినయ్, బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మ సురేష్, జీవీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ నాయక్, విద్యార్థి సంఘాల నాయకులు నితిన్, అర్బస్, బుల్లెట్ సాయినాథ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌సబ్

ఐడీఓసీలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు ప్రజా సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చించారు.సమావేశంలో హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, మైనారిటీ, బీసీ, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలకు నాణ్యమైన స్టీమ్ రైస్, గ్యాస్ సిలిండర్ల సరఫరా, దివ్యాంగులకు రిజర్వేషన్ నిబంధనల ప్రకారం కొత్త చౌక ధరల దుకాణాల కేటాయింపు, ఈ–కేవైసీ సమస్యల కారణంగా రేషన్ సరుకులు అందకపోవడం, దీపం పథకం ప్రయోజనాల బదిలీ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను మానవీయ దృక్పథంతో పరిష్కరించి, వారికి అవసరమైన సేవలను సులభంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ–కేవైసీ నమోదులో ఉన్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నిత్యావసర సరుకులు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే విద్యాసంస్థలకు స్టీమ్ రైస్, గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అంతరాయం లేకుండా సంబంధిత శాఖలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, దివ్యాంగులకు చౌక ధరల దుకాణాల కేటాయింపును నిబంధనల మేరకు వేగవంతం చేయాలని ఆదేశించారు.సమావేశంలో విజిలెన్స్ కమిటీ సభ్యులు ప్రస్తావించిన ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిగణించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, ట్రైనీ కలెక్టర్ రవితేజ, డీఎం శ్రీకాంత్, రవీందర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, కామారెడ్డి జిల్లా దివ్యాంగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొండూరు కప్పలవాగు హై లెవెల్ బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి

**సిరికొండ, ఆగస్టు 1 (జనం సాక్షి):**

గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న సిరికొండ మండలం కొండూరు కప్పలవాగు హై లెవెల్ బ్రిడ్జిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి శనివారం పరిశీలించారు. బ్రిడ్జి వద్దకు చేరుకుని దెబ్బతిన్న ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తాత్కాలికంగా అవసరమైన రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, బ్రిడ్జి మరమ్మత్తు పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి తిరిగి వాహనాల రాకపోకలను సజావుగా పునరుద్ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఆయా గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





## లింగాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (జనం సాక్షి)**

ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని లింగాపూర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం (01-08-2026) తల్లి పాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 9వ వార్డు కౌన్సిలర్ బి. నరేందర్ రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ కాసర్ల రాణి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పుట్టిన శిశువుకు తల్లిపాలు అమృతంతో సమానమని, కనీసం ఒక సంవత్సరం పాటు, అవసరమైతే రెండేళ్ల వరకు కూడా తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారంతో పాటు వ్యాధినిరోధక శక్తిని అందిస్తాయని వివరించారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారుల బరువును కొలిచి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. తల్లులకు పోషకాహారం, శిశు సంరక్షణ, తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐఏహెచ్‌పీ అధికారిణి శ్రావణి, అంగన్‌వాడీ టీచర్ వైద్య ఉమారాణి, ఏఎన్ఎం కవిత, ఆశా వర్కర్ పి. జ్యోతి, అంగన్‌వాడీ సిబ్బంది, తల్లులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## నేడు కామారెడ్డిలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం

### జిల్లా సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలి

### జిల్లా అధ్యక్షుడు ఆకుల బాబు, కార్యదర్శి ఎగజం సాయిలు పిలుపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు1 (జనం సాక్షి)**




కామారెడ్డి, ఆగస్టు 1: రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆగస్టు 2 (ఆదివారం) ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా శాఖ ప్రకటించింది.ఈ సమావేశంలో విద్యా, వైజ్ఞానిక అంశాలపై విస్తృతంగా చర్చించడంతో పాటు పలు విద్యా సంబంధిత తీర్మానాలను ఆమోదించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రధాన బాధ్యులు, ప్రతినిధులు పాల్గొననున్న ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్తో పాటు రాష్ట్ర ప్రధాన బాధ్యులు హాజరుకానున్నారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, సభ్యులందరూ తప్పనిసరిగా సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఆకుల బాబు, జిల్లా కార్యదర్శి ఎగజం సాయిలు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్థాయి విద్యా విధానాలు, భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్న ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బాధితులను పరామర్శించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 01: జనం సాక్షి**

ఇందూరు: నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. శనివారం 42వ డివిజన్లోని చంద్రశేఖర్ కాలనీలో ఇటివల ఎడతెరిపిలేని వర్షం కారణంగా షేక్ ఫిరోజ్ ఇళ్లు కూలిపోవడంతో పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వర్షం కారణంగా ఇబ్బందులు ఏర్పడితే అధికారులకు, స్థానిక కార్పొరేటర్లకు సంప్రదించాలని కోరారు. సంబంధిత అధికారులు సైతం లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు



చేసేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. అనంతరం నెలవారి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బెల్లాల్ శశాంక్, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, పసునూరి రాము, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్, శ్యామల సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డి టీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా

## మర్రి బాలయ్య ముదిరాజ్ నియామకం

**కామారెడ్డి, ఆగస్టు 1 (జనంసాక్షి):**



ఎల్లారెడ్డి మండల తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీ మండల అధ్యక్షుడిగా మర్రి బాలయ్య ముదిరాజ్‌ను నియమిస్తూ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు ఆయన తెలిపారు.మర్రి బాలయ్య ముదిరాజ్ పార్టీ పట్ల కనబరుస్తున్న నిబద్ధత, అంకితభావం, కార్యకర్తలతో సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్రను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఆయన కృషి చేస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.కార్యకర్తలను ఐక్యంగా నడిపిస్తూ పార్టీ సంస్థాగత బలోపేతానికి మర్రి బాలయ్య ముదిరాజ్ విశేషంగా కృషి చేస్తారని ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్రి బాలయ్య ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యోగుల సంక్షేమం నిరంతరాయంగా కొనసాగుతోంది

**◆ ఆర్‌జీ-1లో 95శాతం బొగ్గు ఉత్పత్తి.. ◆జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్..**

గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి రామగుండం ఏరియా-1లో జూలై మాసాంతానికి బొగ్గు ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, భద్రత, పర్యావరణ పరిరక్షణ, వైద్య సేవలు, నైపుణ్యాభివృద్ధి, సామాజిక బాధ్యత కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినట్టు శనివారం జీఎం డి.లలిత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై నెలలో ఏరియాకు సంబంధించి 3,03,367 టన్నులు బొగ్గు డిస్పాచ్ చేశామని పేర్కొన్నారు. ఓబీ తొలగింపు పనుల్లో 15,70,000 క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 14,94,293 క్యూబిక్ మీటర్లు పూర్తి చేసి 95శాతం సాధించామన్నారు.పర్సనల్ విభాగం ద్వారా హౌస్ బిల్డింగ్‌లోన్, సీపీఆర్ఎంఎస్, టెర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామకాల దరఖాస్తుల పరిష్కారంలో వేగవంతమైన చర్యలు చేపట్టగా, ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు.అంతేకాకుండా జూలై నెలలో రామగుండం ఏరియా-1లో నిర్వహించిన ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టామన్నారు. స్థానిక స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన ఇంటర్వ్యూల ద్వారా 14 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి, శిక్షణ అవకాశాలు కల్పించారు.మేడిపల్లి ఓపెన్ కాస్ట్‌లో చేపల చెరువుల పునరుద్ధరణకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో చర్యలు ప్రారంభించి మత్స్యకారులు, యువతకు ఉపాధి అవకాశాలపై దృష్టి సారించారు.రామగుండం ఏరియా ఆసుపత్రిలో హైదరాబాద్ ఓజోన్ హాస్పిటల్ వైద్య నిపుణులతో సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించి కార్మికులు, కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించారు.జీడీకే.1,3 ఇంక్లైన్‌లో భద్రతా అవగాహన సదస్సు నిర్వహించి గని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిమాపక పరికరాల వినియోగంపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చామన్నారు.జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం అభివృద్ధి పనులపై నిపుణుల బృందం పరిశీలన నిర్వహించిందని పేర్కొన్నారు.గుర్తింపు సంఘం ప్రతినిధులతో నిర్మాణాత్మక సమావేశం నిర్వహించి కార్మిక సమస్యల పరిష్కారంపై చర్చించారు.జీడీకే-1,3 ఇంక్లైన్‌లో అత్యవసర సేవలకు నూతన ఎస్కార్ట్ వాహనాన్ని ప్రారంభించామని తెలిపారు.



జీడీకే-11,జీడీకే-1,3 గనుల్లో వర్షాకాల ఆరోగ్య జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని జీఎం పేర్కొన్నారు.తాడిచర్ల-2 బ్లాక్ మైనింగ్ లీజు సాధన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు.బీపీసీఎల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా పఖ్వాడా సందర్భంగా పరిశుభ్రత, భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు.'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా ఏరియా వ్యాప్తంగా 10,000 మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేశామన్నారు.టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్‌లో ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ల ఎంపిక కోసం సీనియర్ ఈపీ ఆపరేటర్లకు పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించారు.కాంట్రాక్టు కార్మికులకు హక్కులు, సంక్షేమ పథకాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. 56వ వార్షిక భద్రతా పక్షోత్సవం బహుమతుల ప్రదానోత్సవం వైభవంగా నిర్వహించారు.భారీ వర్షాల నేపథ్యంలో జీడీకే-2ఏ మోరి వద్ద రాకపోకలపై ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తూ ఉద్యోగుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు టాస్క్ సంస్థ ద్వారా సోలార్ ప్యానల్ పై శిక్షణ కార్యక్రమాన్ని ఒకటిన్నర నెలలు క్లాసులు, ప్రాక్టికల్ ప్రోగ్రామ్స్ నిర్వహించేందుకు ప్రణాళిక జరుగుతున్నాయి.స్కిల్ డెవలప్మెంట్‌లో ద్వారా గ్రాఫిక్ డిజైనింగ్ శిక్షణ కార్యక్రమాన్ని 2 నెలల నిర్వహించేందుకు ప్రణాళిక జరుగుతున్నాయన్నారు.రామగుండం ఏరియా హాస్పిటల్‌లో క్యాత్ లాబ్ పనులు ప్రస్తుతం ట్రయిల్ రన్ నిర్వహించబడుతున్నది.దాని తొందరలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఐటీ మినిస్టర్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, సింగరేణి సంస్థ సీఎండీ మీటింగ్ ద్వారా 2ఏ మోరి ఆధునీకరణ చేయవలసిందిగా సూచించడం జరిగిందన్నారు.వర్షాకాలంలో కార్మికుల వాడలో డ్రైనేజీ సమస్య లేకుండా ఆధునికరణ చేయడం కొరకు ప్రణాళికలు జరుగుతున్నవి. రామగుండం ఏరియా-1లో ఉత్పత్తి, భద్రత, కార్మిక సంక్షేమం, వైద్య సేవలు, పర్యావరణ పరిరక్షణ, నైపుణ్యాభివృద్ధి,సామాజిక బాధ్యత కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేయడం వల్ల జూలై-2026 నెలలో అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని అధికారులు తెలిపారు.



## మణుగూరు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి..

**- ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్..**

**- ఐఎన్‌టీయూసీ మహాధర్నాలో డిమాండ్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
మణుగూరు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా శనివారం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు.సింగరేణి ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ఐఎన్‌టీయూసీ ఆర్‌జీ-1 వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనక్‌ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ భవిష్యత్తు, తెలంగాణ రాష్ట్ర ఇంధన భద్రత,లక్షలాది కార్మిక కుటుంబాల ప్రయోజనాల దృష్ట్యా మణుగూరు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే రాబోయే నాలుగు సంవత్సరాల్లో సింగరేణి సంస్థకు దక్కే అవకాశమున్న 13 కొత్త మైనింగ్ ప్రాజెక్టులను వేగంగా అభివృద్ధి చేయాలని,వాటి సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన సింగరేణి భవిష్యత్తు అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను వివరించారు.ఈ మహాధర్నాలో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, జనరల్ సెక్రటరీలు వికాస్‌కుమార్ యాదవ్, లక్ష్మీపతిగౌడ్, వైస్ ప్రెసిడెంట్ దాస్, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరేపల్లి శ్రీనివాస్,డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ,గుళ్ల మల్లికార్జున్,మంద రమేష్, బేబీ శ్రీనివాస్,బ్రాంచ్ సెక్రటరీలు ఎదులాపురం శ్రీనివాస్, గుండేటి శ్రీనివాస్, కుషనపల్లి శంకర్, కట్రోజు మోహన్, పిట్ సెక్రటరీలు రమేష్, గాదె సంపత్, అన్వేష్ మురళి, సదానందం, రాజు, కుమారస్వామి, పూసల శ్రీనివాస్, వినయ్, రాజయ్య, బైసా బాపు, తాటి రాజయ్య, మహిళా నాయకురాలు లలిత, అనిల్, గట్టు రాజు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సమరసతకు ప్రతీక సంత్ గురు రవిదాస్ మహారాజ్..

గోదావరిఖని, జనంసాక్షి :
సంత్ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి సందర్భంగా భారతీయ జనతా దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు మచ్చ విశ్వాస్ జిల్లా బిజెపి కార్యాలయంలో మాట్లాడారు.సమానత్వం,సామాజిక న్యాయం, మానవత్వం, భక్తి మార్గాలకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు సంత్ గురు రవిదాస్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు.సంత్ గురు రవిదాస్ మహారాజ్ కుల, మత, వర్గ వివక్షలకు అతీతంగా ప్రతి మనిషి సమానుడనే గొప్ప సందేశాన్ని సమాజానికి అందించారు. ప్రేమ, సోదరభావం, సేవా తత్వం, నిజాయితీతో కూడిన జీవన విధానాన్ని ఆయన బోధించారు.సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి.ఆయన బోధనలు నేటికీ సమానత్వం, సామాజిక సామరస్యం, మానవ విలువలను పెంపొందించే మార్గదర్శకాలుగా నిలిచాయి. యువత ఆయన ఆదర్శాలను అనుసరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నాము.సంత్ గురు రవిదాస్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ ఆయనకు మరొకసారి ఘన నివాళులు అర్పిస్తున్నాము.వీరి ఆశయ సాధన కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశం మొత్తం మీద పలు కార్యక్రమాలు చేపట్టామని, ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా రథయాత్ర నిర్వహిస్తున్నామని తెలియచేశారు. ఈ పత్రిక సమావేశంలో కారెంగుల నవీన్, మల్లరపు అరుణ్, జనగామ శివరామకృష్ణ,మాట్లా మహేష్, కాదసి శంకర్, పొట్నూరి నవీన్, కళ్లేపల్లి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జెన్‌కోను వేలం పాటలో పాల్గొనకుండా అడ్డుకోండి..



**◆ మణుగూరు పీకే-2 డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించండి..**

**◆ సింగరేణి మనుగడ..పరిరక్షణే రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత..**

**◆ గుర్తింపు సంఘం అధ్యక్ష,కార్యదర్శులు సీతారామయ్య,రాజ్‌కుమార్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణలో మణుగూరు పీకే-2 డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి గుర్తింపు సంఘం) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో వారు పాల్గొని మాట్లాడుతూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖలు సింగరేణి కార్మికుల ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.మణుగూరు పీకే-2 డీప్ సైడ్ బ్లాక్ సింగరేణి మనుగడకు అత్యంత కీలకమైన బొగ్గు నిల్వల ప్రాంతమని, వేలాది మంది కార్మికుల ఉపాధి, భద్రత, భవిష్యత్తు ఈ బ్లాక్ పైనే ఆధారపడి ఉందని తెలిపారు. ఈ బ్లాక్ ను సింగరేణికి ఇవ్వకుండా ఇతర సంస్థలకు అవకాశాలు కల్పించడం ద్వారా తెలంగాణ ప్రజల ప్రయో జనాలకు, కార్మికుల సంక్షేమానికి తీవ్ర విరుద్ధమని స్పష్టం చేశారు. జెన్‌కో ను వేలంపాట (ఆక్షన్) ప్రక్రియలో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఘాటుగా డిమాండ్ చేశారు. జెన్‌కో పేరుతో వేలం పాటలో ప్రవేశపెట్టి చివరకు ప్రైవేట్ కంపెనీలకు మార్గం సుగమం చేసే కుట్రలను ఏఐటియుసి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని హెచ్చరిం చారు. పీకే-2 డీప్ సైడ్ బ్లాక్‌ను నేరుగా సింగరేణికే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు .ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ని బలోపేతం చేస్తామని చెబుతూ,మరోవైపు కీలక బొగ్గు బ్లాక్‌ల విషయంలో అనిశ్చితి సృష్టించడం ద్వంద్వ వైఖరికి నిదర్శ నమని వారు విమర్శించారు. సింగోంణికి తగినంత బొగ్గు నిల్వలు లేకుంటే భవిష్యత్తులో ఉత్పత్తి తగ్గిపోవడం, వేలాది మంది కార్మికుల ఉపాధి ప్రమాదంలో పడడం, తెలంగాణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, పీకే-2 డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించేలా ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసు కోవాలని వారు డిమాండ్ చేశారు. జెన్‌కో ను వేలంపాటలో పాల్గొనకుండా అడ్డుకుని, మణుగూరు పీకే--2 డీప్ సైడ్ బ్లాక్ ను సింగరేణి కే కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు.'సేవ్ సింగరేణి-సేవ్ మణుగూరు' నినాదంతో కార్మికుల హక్కులు, సింగరేణి భవిష్యత్తు కోసం పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు కే.వెంకటేష్, ఎస్.నర్సింగ్ రావు, కే.బీరయ్య, ఎ.ప్రభాకర్, ఎం.రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పు

- హైపర్‌సైట్'తో సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్యం
- రేడియేషన్ థెరపీలో గేమ్ ఛేంజర్‌గా మారిన అడాప్టివ్ థెరపీ
- 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ తప్పనిసరి
- యశోద హాస్పిటల్స్ ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ శ్రవంతి




**పెద్దపల్లి,ఆగస్టు 01(జనంసాక్షి) :**
క్యాన్సర్ మహమ్మారిపై పోరులో వైద్య రంగం మరో మైలురాయిని దాటిందని,సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అత్యాధునిక 'హైపర్ సైట్ రేడియేషన్ థెరపీ అందుబాటులోకి తెచ్చినట్లు ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ శ్రవంతి తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ శ్రవంతి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాప్తికి కారణాలు,ఆధునిక చికిత్స విధానాలపై వివరాలను వెల్లడించారు.సమాజంలో క్యాన్సర్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని,దీనికి ప్రధాన కారణం మారుతున్న జీవనశైలి అని ఆమె పేర్కొన్నారు.పొగాకు నమలడం, ధూమపానం,కారమైన ఆహారాలు, కలుషితమైన తిండి,వ్యాయామం లేకపోవడం వంటి కారణాల వల్ల 70 నుంచి 80 శాతం క్యాన్సర్లు వస్తున్నాయని తెలిపారు.కేవలం 10 నుంచి 15 శాతం మాత్రమే జన్యుపరంగా కుటుంబంలో ఎవరికైనా ఉంటే వస్తాయని స్పష్టం చేశారు.క్యాన్సర్ చికిత్సలో సర్జరీ, కీమోథెరపీ,రేడియేషన్ థెరపీ,ఇమ్యునోథెరపీ వంటి పద్ధతులు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ శ్రవంతి తెలిపారు.అయితే ట్రీట్మెంట్ సమయంలో వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ వల్ల రోగులు మానసికంగా కుంగిపోకుండా,ఈ కొత్త అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ద్వారా సైడ్ ఎఫెక్ట్స్‌ను 50 నుంచి 60 శాతం వరకు తగ్గించవచ్చునని వెల్లడించారు.ప్రతిరోజూ ట్రీట్మెంట్ సమయంలో గడ్డ సైజులో వచ్చే మార్పులను,చుట్టుపక్కల ఉండే ఆర్గాన్స్ కదలికలను ఈ మిషన్ స్పష్టంగా గుర్తిస్తుందని,దీనివల్ల ఆరోగ్యకరమైన అవయవాలకు ఎలాంటి నష్టం వాటిలకుండా నేరుగా కణితిపైనే కచ్చితమైన రేడియేషన్ ఇవ్వవచ్చని,ఊపిరితిత్తులు లేదా ఛాతి భాగంలో శ్వాస తీసుకోవడం వల్ల కదిలే కణితులను కూడా బ్రీదింగ్ సైకిల్ ట్రాకింగ్ ద్వారా కచ్చితంగా గుర్తించి చికిత్స అందించవచ్చని తెలిపారు.పాతకాలపు మిషన్లతో పోలిస్తే ఇందులో ట్రీట్మెంట్ సమయం చాలా తక్కువగా ఉంటుందన్నారు.రోగులు ఎక్కువసేపు శ్వాస బిగబట్టాల్సిన అవసరం లేకుండా తక్కువ సమయంలోనే చికిత్స పూర్తవుతుందన్నారు. రోజూ మారుతున్న శరీర పరిస్థితులను బట్టి చికిత్సను అడాప్ట్ చేసుకునే అద్భుతమైన అవకాశం ఈ హైపర్ సైట్ ద్వారా లభిస్తుందని ఆమె వివరించారు.సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ తీసుకువచ్చిన ఈ హైపర్ సైట్ మిషన్ ఇమేజ్ గైడెడ్ రేడియో థెరపీలో ఒక విప్లవాత్మక మార్పు అని డాక్టర్ శ్రవంతి పేర్కొన్నారు.క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రాణాలను కాపాడుకోవాలని చేసుకోవాలని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో పిఆర్వో లక్ష్మణరావు పాల్గొన్నారు.



## క్యాబినెట్ హోదా పొందిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావును ఘనంగా సన్మానించిన టీఎన్జీఓలు

**పెద్దపల్లి,ఆగస్టు 01(జనంసాక్షి) :**
పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు కి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హోదా కల్పించిన సందర్భంగా, అలాగే పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ భవన నిర్మాణానికి మొదటి విడతగా రూ.10 లక్షలు మంజూరు చేసినందుకు తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్జీఓ), పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మరియు ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ అధ్యక్షతన కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి మరియు టీఎన్జీఓ జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మొదట రంగాచార్యులు, పవన్ హరీశ్ బ్రాహ్మణ పండితుల త్రయం వేదోచ్చారణతో ఆశీర్వచనాలు అందించి ,తదుపరి శాలువ, గజమాల, తలపాగాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా టీఎన్జీఓ నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే విజయరమణ రావు ఎల్లప్పుడూ సానుకూలంగా స్పందిస్తూ, జిల్లా టీఎన్జీఓ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం ఉద్యోగులందరికీ ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగుల సంక్షేమం, జిల్లా అభివృద్ధికి ఆయన మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం,టీఎన్జీఓ భవన నిర్మాణం కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ అనిత రెడ్డి ,ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు ప్రవీణ్, శ్రీధర్,కార్యవర్గ సభ్యులు శిల్పారెడ్డి , స్వప్న, పెద్దపల్లి అర్బన్ యూనిట్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పెద్దపల్లి రూరల్ యూనిట్ కార్యదర్శి ప్రేమ్ సాగర్, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్ష, భాగ్యమ్మ.వెటరినరీ ఫోరమ్ నుండి సయ్యద్ సాధిక్, అశోక్, మల్లికార్జున్, వెంకన్న వివిధ శాఖల ఉద్యోగులు లక్ష్మణ్,సంతోష్, రవి,కె శ్రీనివాస్,యు శ్రీనివాస్,అరవింద్,చంద్రశేఖర్, శ్రీనివాస్,శ్రీకాంత్ రెడ్డి,పొలుసాని సాయి, ఓమేష్,అర్జున్,రాజేష్,రాజశేఖర్, ప్రశాంత్,వెంకటేశం, మధుకిరణ్,అరుణ్,ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అన్ని దానాలకన్న అన్నదానం మిన్న

- మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్
- జన్మదినాన్ని పురస్కరించుకొని వికలాంగులకు అన్నదానం చేసిన తాటిపల్లి భూపతి

**సుల్తానాబాద్,ఆగస్టు 01(జనంసాక్షి) :**
అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదని మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తాటిపెల్లి భూపతి పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలోని వికలాంగులకు అన్నదానం,పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అయిల రమేష్ మాట్లాడుతూ, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా హంగులు,ఆర్భాటాలకు పోకుండా పేదలకు, మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం అభినందనీయ మన్నారు. ఇలాంటి సేవాభావాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వారు కోరారు.ఈ సందర్భంగా తాటిపల్లి భూపతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్, శివనాత్రి ప్రసాద్ , రమేష్ , జర్నలిస్టులు కత్తర్ల చందర్,ముంజ శ్రీనివాస్,పెగడ మధు,బోయిరి అశోక్,స్నేహితులు నందాల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

### హర్ష హై స్కూల్ పాఠశాలలో ఎస్పీఎల్,ఏఎస్పీఎల్ ఎన్నికలు

**సుల్తానాబాద్,ఆగస్టు 01(జనంసాక్షి) :**
కనుకుల గ్రామంలోని హర్ష హై స్కూల్ పాఠశాలలో ఎస్పీఎల్,ఏఎస్పీఎల్ ఎన్నికలు నిర్వహించారు.విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కొరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విద్యావేత్త ఎం శంకరయ్య, హర్ష హై స్కూల్ కరస్పాండెంట్ ఎం ఉమాదేవి, చార్వాక స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.కిరణ్, హర్ష హై స్కూల్ పాఠశాల డైరెక్టర్ ఎస్కే ఇక్బాల్, పాఠశాల అధ్యాపక సిబంది,విద్యార్థులు పాల్గొన్నారు.





## సమస్యలు తెలుసుకుంటూ!!

- అధికారులకు వివరిస్తూ!!!
- ఆరవ వార్డులో సాగిన బాకం పర్యటన
- సీసీ సైడ్ డ్రైనేజీలకు ఎస్టిమేషన్. నాలెడ్జ్ సెంటర్ పరిశీలన

**సుల్తానాబాద్,ఆగస్టు 01(జనంసాక్షి) :**
ఓవైపు సమస్యలు తెలుసుకుంటూనే, మరోవైపు అధికారులకు ఫోన్ చేస్తూ ఆరవ వార్డు కౌన్సిలర్ భాగం సాయికిరణ్ పర్యటన శనివారం సాగింది.ఆరవ వార్డులో గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండడంతో వెంటనే మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి మున్సిపల్ ఏఈ రాజకుమార్ కు సమస్యలను వివరిస్తూ సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు ఎస్టిమేట్ చేయాలని సూచించారు. అంతేకాకుండా గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను సందర్శించి ఎస్టిమేట్ చేయాలని ఏ ఈ రాజ్ కుమార్ ను ఆదేశించారు.గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఆరవ వార్డు మొత్తం జలమయమైంది. దీంతో స్పందించిన వార్డు కౌన్సిలర్ భాకం,సాయికిరణ్ మూడు రోజులుగా జెసిబి తెప్పించి పైనుండి వస్తున్నటువంటి వరద ప్రవాహాన్ని, జెసిపి తో సైడ్ డ్రైనేజీల ద్వారా దారి మళ్లించి కుంటావైపు వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ మాట్లాడుతూ, అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆలోచన విధానంతో మున్సిపల్ కమిషనర్ సహకారంతో ఆరవ వార్డును సుందరంగా తీర్చిదిద్దేందుకు నిధులు మంజూరు చేయించి కృషి చేస్తానన్నారు.ఆరవ వార్డులో మట్టి రోడ్డు అనేది లేకుండా చేయడమే తన లక్ష్యమని,వర్షపు నీటి నిల్వలు లేకుండా సైడ్ డ్రైనేజీ నిర్మాణాలను చేస్తానని వార్డు ప్రజలకు బాకం సాయికిరణ్ హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చినటువంటి ప్రతి యొక్క హామీ నెరవేరుస్తానని,నిర్మాణంలో ఉన్న సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీలు త్వరితగతిన నిర్మాణం చేయిస్తానన్నారు. ఆరవ వార్డులో భాగం సాయికిరణ్ పర్యటన దాదాపు రెండు గంటల సేపు సాగింది.ఈ కార్యక్రమంలో న్యాతరి దేవేందర్,ఆరేపల్లి హేమన్ రాజు,ఆరేపల్లి కిరణ్,మామిడిపల్లి శ్రీకాంత్,కొంద్ర వినయ్, కొంద్ర ప్రణయ్,ఆరెపల్లి చోటు,ఆరెపల్లి రాజయ్య,న్యాతరి దుర్గయ్య,న్యాతరి మహేందర్,ధర్మయ్య,సైదులు, ప్రభు, తోపాటు ఆరవ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వాసవి స్కూల్‌లో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి,ఆగస్టు 01(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలోని వాసవి స్కూల్లో శనివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పరం ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకుని, శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్నేహం యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పే వివిధ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాటలు, ఆటలు, నృత్యాలు, వినోద కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం సందడి నెలకొంది.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పాంపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచి మంచి స్నేహబంధాలు ఏర్పడడం వల్ల పిల్లల్లో సహకారం, పరస్పర గౌరవం, ప్రేమ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. విద్యతో పాటు మంచి విలువలను కూడా విద్యార్థులకు అందించడం వాసవి స్కూల్ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మానస, సౌమ్య, కృష్ణవేణి, ప్రిన్సి, లావణ్య తదితరులు పాల్గొని విద్యార్థులకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# కామారెడ్డి ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్

## ట్రాఫిక్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి : జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (జనం సాక్షి)** కామారెడ్డి పట్టణంలోని ట్రాఫిక్ అవుట్‌పోస్ట్ భవనానికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి, ప్రజలకు మరింత అనుకూలంగా నవీకరించిన ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ గారు ఈరోజు ప్రారంభించారు. పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహన రద్దీ, ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌ను మరింత మెరుగుపరిచారు.




ఈ సందర్భంగా కామారెడ్డి ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ చంద్రశేఖర్ గౌడ్ గారిని జిల్లా ఎస్పీ గారు స్వయంగా ఆయన విధి నిర్వహణ స్థానంలో కూర్చోబెట్టి అభినందించారు.

అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలో పెరుగుతున్న వాహన రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌కు అవసరమైన పోలీసు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. రహదారులపై ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజలకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించడం పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి కారణమవుతుందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ సిగ్నల్ ను ఉల్లంఘించడం వంటి చర్యలు ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులు, పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ట్రాఫిక్ క్రమశిక్షణతోనే ప్రమాదాలను తగ్గించి సురక్షిత సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు.

"ట్రాఫిక్ నియమాలు పాటించడం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాదు... మీ కుటుంబం కోసం, మీ ప్రాణాల కోసం తీసుకునే ఉత్తమ నిర్ణయం. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలి." అని జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ శ్రీ మధుసూదన్, కామారెడ్డి టౌన్ ఎస్‌హెచ్ఓ శ్రీ నరహరి, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ చంద్రశేఖర్ గౌడ్, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన బస్సు సర్వీసు ను ప్రారంభించిన విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు

**పెద్దపల్లి,ఆగస్టు 01(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామంలో శనివారం పెద్దపల్లి నుంచి చొప్పదండి వరకు నడిచే నూతన ఆర్టీసీ బస్సు సేవలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ప్రారంభించారు. బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు రైతులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు ఈ బస్సు సేవలను తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. త్వరలోనే పెద్దపల్లి జిల్లా కేంద్రం లో బస్సు డిపో ప్రారంభిస్తామని ప్రజలకు మరింత సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, రాజయ్య,ఉప సర్పంచ్ ముత్యాల తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల నరేష్ ,గ్రామ పంచాయతీ పాలక వర్గం, గ్రామస్తులు పాల్గొన్నారు..

## ఆగస్టు 15 నాటికి తొలి జత యూనిఫాంలు



కార్యకలాపాలపై సెర్ప్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి తొలి జత యూనిఫాంలను ఈ నెల 15వ తేదీలోగా అందించేలా అన్ని చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులకు ఇప్పటికే యూనిఫాంల పంపిణీ పూర్తయిందని, నిర్ణీత గడువులో నాణ్యమైన యూనిఫాంలను అందించిన స్వయం సహాయక సంఘాల మహిళలను అభినందించారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా ఎలాంటి జాప్యం లేకుండా యూనిఫాంలు అందించాలని సూచించారు.స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్థిరత్వానికి బ్యాంక్ లింకేజ్ రుణాల సకాల చెల్లింపులు అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ సంఘం కూడా నిరర్థక ఆస్తి (ఎన్‌పీఏ)గా మారకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి స్వయం సహాయక సంఘానికి రూ.15 లక్షలకు పైగా బ్యాంక్ లింకేజ్ రుణం లభించేలా అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.సూపర్ ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ సంఘం (వి.ఓ) పరిధిలో కనీసం రెండు ఫామ్‌పాండ్లు నిర్మించేలా చర్యలు చేపట్టాలని, ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలి ఇంటిలో ఒక ఇంకుడు గుంత ఉండేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. భూగర్భ జలాల పెంపుకు ఇంకుడు గుంతలు, ఫామ్‌పాండ్ల నిర్మాణం ఎంతగానో ఉపయోగపడుతుందని మహిళలకు వివరించాలని ఆదేశించారు.ప్రతి 10 వేల గ్రూపుల క్లస్టర్‌కు ఒక బుక్‌కీపర్‌ను ఏర్పాటు చేసి వారికి అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు. సంఘాల ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించేందుకు బుక్‌కీపర్ల సామర్థ్యాన్ని మరింత పెంపొందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు డీఆర్‌డీఏ రవీందర్, స్త్రీనిధి ప్రాంతీయ మేనేజర్ దుర్గాప్రసాద్, ఏపీఎంలు, సెర్ప్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాసవ్య విద్యాలయంలో ఘనంగా బోనాల వేడుకలు..

**- అమ్మవారికి బోనం సమర్పించిన బీజేపీ రామగుండం ఇంచార్జ్ సంధ్యారాణి..**

గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక రమేష్‌నగర్‌లోని శ్రీవాసవ్య విద్యాలయంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్యఅతిథిగా హాజరై భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో బోనాల శోభాయాత్ర నిర్వహించగా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అమ్మవారి జయజయధ్వానాల మధ్య నిర్వహించిన వేడుకలు భక్తిపారవశ్యాన్ని నింపాయి.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, బోనాలు తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని అన్నారు.ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. బోనాలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా తెలంగాణలోని ప్రతి ప్రాంతంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయని తెలిపారు.పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు,ఆధ్యాత్మిక విలువలను కూడా చిన్నప్పటి నుంచే పరిచయం చేయడం ఎంతో అవసరమని అన్నారు. పాఠశాలల్లో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సంస్కృతి పట్ల గౌరవం, భక్తి, సామాజిక బాధ్యత పెంపొందుతాయని తెలిపారు.ఈ సందర్భంగా విద్యాలయ యాజమాన్యం,ఉపాధ్యాయులు, విద్యార్థులు బోనాల పండుగ విశిష్టతను వివరించి, ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుల సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా వనమహోత్సవం - విద్యార్థులకు, తల్లిదండ్రులకు మొక్కల పంపిణీ

పెద్దపల్లి,ఆగస్టు 01(జనంసాక్షి) :
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో శనివారం వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సుమారు 1050 మొక్కలు గులాబీ మందార గన్నేరు మరియు జామ సపోటా అంజీర్ మల్బరీ ఉసిరి సీతాఫలం మరియు వివిధ రకాల పూలు, పండ్ల, ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వనమహోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద ఈ మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు, వాటి ద్వారా లభించే పూలు, పండ్లను ఆనందంగా వినియోగిస్తున్నారని తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తోందని చెప్పారు. ఆ ప్రోత్సాహమే ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా నిర్వహించేందుకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజని దేవి మాట్లాడుతూ, పిల్లలను చిన్నప్పటి నుంచే ప్రకృతితో మమేకం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వర్షాకాలం మొక్కలు నాటడానికి అత్యంత అనుకూలమైన సమయం కావడంతో ఈ సందర్భంగా మొక్కలను పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు,తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తాము అందుకున్న మొక్కలను ప్రేమతో నాటి, వాటిని బాధ్యతగా సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.పచ్చని చెట్లు..ప్రగతికి మెట్లు" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలను అందుకుంది.

## జిల్లా కేంద్రంలో నిర్వహించే ఊర పండగ ఏర్పాట్లను పరిశీలించిన మేయర్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 01: జనం సాక్షి**

నిజామాబాద్ నగరంలో నిర్వహించనున్న సంప్రదాయ ఊరపండుగ ఏర్పాట్లకు సంబంధించి నగర మేయర్ కూరగాయల ఉమారాణి, నగర డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ , సర్వసమాజ్ కమిటీ ప్రతినిధులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, ఊరేగింపు మార్గాల్లో, ఆలయ పరిసరాల్లో పారిశుధ్య చర్యలు సక్రమంగా ఉండాలని, వేడుకల సందర్భంగా ప్రధాన మార్గాలు, ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని, ఊరేగింపు సాగే దారుల్లో వీధి దీపాలు (ఒఇఆ) అన్నీ సక్రమంగా పనిచేసేలా చూడాలని మునిసిపల్ అధికారులకు సూచించారు. భక్తులు, ఊరేగింపు వెళ్లే మార్గాల్లో గుంతలను పూడ్చి, రోడ్లను సుగమం చేయాలని అధికారులకు ప్రతిపాదించారు.పండుగ నిర్వహణ సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ మళ్లింపు, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు, రక్షణ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.నగరపాలక సంస్థ అధికారులు, సర్వసమాజ్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పరస్పరం సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్స్, హెల్త్ క్యాంపులను సిద్ధంగా ఉంచాలని అధికారులను కోరారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రధాన కూడళ్ల వద్ద తాగునీటి చలివేంద్రాలు, నీడ కొరకు షామియానాలు ఏర్పాటు చేయనున్నారు.నాయకులు, కమిటీ సందేశం నగర శాంతిభద్రతలకు, సోదరభావానికి ప్రతీకగా నిలిచే ఈ ఊరపండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకోవాలని, కార్పొరేషన్ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పండుగ ముగిసే వరకు పూర్తి సహకారాన్ని అందిస్తారని ఈ సందర్భంగా తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్, సానిటరీ సిబ్బంది, సర్వసమాజ్ కమిటీ కన్వీనర్ రామర్తి గంగాధర్, కోకన్వీనర్ ఆదే ప్రవీణ్, కోఆప్షన్ మెంబెర్ నరేందర్ సింగ్, కాంగ్రెస్ నాయకులు కరాటే రమేష్, బంటు బలరాం, ఆమ రాజు, లవంగం ప్రమోద్,అవీన్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### భిక్కనూరుకు అదనపు బస్సు సర్వీసుల

## పెంపునకు కాంగ్రెస్ నేతలు వినతి

### గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గైర్హాజరు!

**భిక్కనూరు ఆగస్టు 01 (జనంసాక్షి)**

భిక్కనూరు మండల కేంద్రంలో ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం అదనపు బస్సు సర్వీసుల ఏర్పాటు చేయాలంటూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కామారెడ్డి డిపో మేనేజర్ దినేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు, ఈనేపథ్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి పాలకవర్గ సభ్యులు ఎవరూ పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది,భిక్కనూరు గ్రామ పంచాయతీ కార్యాలయం సర్పంచ్ అధికారిక లెటర్ పైనా తేదిలేదు,శ్రీమతి బాల్యాల రేఖ సుదర్శన్ పేరుతో ఆర్టీసీ అధికారులకు పంపిన వినతిపత్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, ఆలయ పున:నిర్మాణ కమిటీ చైర్మన్ లింబాద్రి,తాటిపాముల విజయ్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాజబాబు గౌడ్ స్వయంగా ముందుండి అందజేయడం స్థానికంగా విశేషంగా నిలిచింది. గ్రామప్రజలు,విద్యార్థులు, ప్రతిరోజు దినసరి కూలి నిమిత్తం కామారెడ్డికి అనేకమంది ఉదయం బయలుదేరుతారు, వ్యాపారస్తులు కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ నాయకులే చొరవ తీసుకుని ఈకార్యక్రమాన్ని నిర్వహించారని స్థానికులు పేర్కొంటున్నారు,అదే సమయంలో,ప్రజా సమస్యల పరిష్కారంలో గ్రామపంచాయతీ అధికారులు, పాలకవర్గ సభ్యులు మరింత చురుకుగా వ్యవహరించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అదనపు బస్సు సర్వీసుల పెంపు అంశంపై సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు చేపడతారా అనే అంశంపై ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



### భారీ వర్షాలతో దెబ్బతిన్న కొండూర్ హై లెవల్ బ్రిడ్జి పరిశీలించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

జనం సాక్షి సిరికొండ ఆగస్టు 1

సిరికొండ, మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో దెబ్బతిన్న సిరికొండ మండలంలోని కొండూర్ హై లెవల్ బ్రిడ్జిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శనివారం పరిశీలించారు. బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి, నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్షణమే అవసరమైన మరమ్మతులు చేపట్టి రాకపోకలు సాఫీగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



### క్షత్రియ పాఠశాలలో విద్యార్థులకు అధికార ప్రధానం

ఆర్మూర్,ఆగస్టు 1(జనంసాక్షి):

ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ పాఠశాలలో నూతన అధికార బాధ్యతల ప్రధానం వేడుక శనివారం ఘనంగా నిర్వహించారు.సంప్రదాయ దీపప్రజ్వలనంతో ప్రారంభమై, అనంతరం విశిష్ట అతిథులను ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి ట్రెజరర్ గంగాధర్, డైరెక్టర్లు అక్షయ్, స్వప్న,ఐశ్వర్య,శ్రీదేవి,పరిక్షిత్,ప్రిన్సిపల్ నమిత హాజరైనారు. ముఖ్య అతిథిగా శ్రీమతి చైతన్య శాంతి హాజరయ్యారు. నాయకత్వం,క్రమశిక్షణ,బాధ్యత, సేవాభావం గురించి విద్యార్థులను ప్రేరేపించేలా ఉత్తేజకరమైన సందేశాలను ముఖ్యులు అందించారు.కొత్తగా ఎన్నికైన విద్యార్థి కౌన్సిల్ సభ్యులకు బ్యాడ్జీలు, సాష్‌లు అలంకరించి,తమ బాధ్యతలను నిజాయితీ, అంకితభావం,కట్టుబాటుతో నిర్వహిస్తామని వారిచే ప్రమాణం చేశారు.అతిథులు యువ నాయకులను అభినందించి,తమ సహ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### టి ఎన్ జి ఓ బోనాల మహోత్సవానికి టీపీసీసీ చీఫ్ కు ఆహ్వానం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 01: జనం సాక్షి**



టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ హైదరాబాద్ నందు, మర్యాదపూర్వకంగా కలిసి,ఆగస్టు 5వ తేదీన టీఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించబోయే టీఎన్జీవో బోనాల మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయవలసిందిగా ఆహ్వాన పత్రికను అందజేసారు.సాధరంగా ఆహ్వానించిన అనంతరం జిల్లా ఉద్యోగుల సమస్యలపై చర్చించడం జరిగింది సానుకూలంగా స్పందించిన మహేష్ కుమార్ గౌడ్, ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో నిర్వహించే టిఎన్జీవో బోనాల కార్యక్రమాలు నిర్వహించే అధ్యక్ష కార్యవర్గ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించి, బోనాల ఉత్సవాలకు వస్తానని, జిల్లా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని, టీఎన్జీవోస్ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపినట్లు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్ తెలిపారు. ఈ కార్టియక్రమంలో టిఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రాజంపేట మండలంలో 100 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి

#### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకం కృష్ణారావుకు ప్రశంసా పత్రం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు1 (జనం సాక్షి)**

కామారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను 100 శాతం పూర్తి చేయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇలియాస్ నాయకత్వంలో, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ చేతుల మీదుగా రాజంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంకం కృష్ణారావుకు ప్రశంసా సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంకం కృష్ణారావును అభినందించారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ శ్రేణులు ఇదే ఉత్సాహంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.



## స్మైల్స్ లో ఘనంగా స్నేహితుల దినోత్సవం

ఆర్మూర్,ఆగస్ట్ 1 (జనంసాక్షి):

ఆర్మూర్ పట్టణంలోని స్మైల్స్ ది స్కూల్ లో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు.చిన్నారులు ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకుని,గ్రీటింగ్ కార్డులు బహుమతిగా ఇచ్చిపుచ్చుకుని,ఆప్యాయంగా కరచాలనం చేసుకుని,హగ్ చేసుకుంటూ తమ స్నేహ బంధాన్ని మరింత బలపరిచారు.విద్యార్థులు వివిధ సరదా కార్యక్రమాలు చిన్నారుల ఆనందాన్ని రెట్టింపు చేశాయి.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి షబానా గోహర్,పాఠశాల డైరెక్టర్ మహ్మద్ రఫీఉద్దీన్ గోహర్మాట్లాడుతూ స్నేహం అనేది జీవితంలో అత్యంత విలువైన బంధంగా అభివర్ణించారు.మంచి స్నేహితులు మనకు మంచి అలవాట్లు,మంచి ఆలోచనలు నేర్పిస్తారన్నారు.ప్రతి విద్యార్థి మంచి స్నేహితుడిగా ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని 'హ్యాపీ ఫ్రెండ్‌షిప్ దే' శుభాకాంక్షలు తెలుపుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## కామారెడ్డి నియోజకవర్గంలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)' ప్రక్రియ 100 శాతం పూర్తి

### బీఎల్ఏల సేవలను అభినందించిన డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్

**కామారెడ్డి, ఆగస్టు 1 (జనంసాక్షి):**
కామారెడ్డి నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ పాల్గొని, ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేయడంలో కృషి చేసిన బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా బీఎల్ఏలు బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఖచ్చితమైన ఓటరు జాబితా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడుతూ సమర్థవంతంగా పనిచేసిన ప్రతి బీఎల్ఏకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు ఇలియాస్, కామారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జంబి హనుమాన్ దేవస్థానం ఈవోగా కులకర్ణి రఘునాథ్ బాధ్యతల స్వీకరణ

### నూతన ఈవోకు ఆలయ ధర్మకర్తల ఘన సన్మానం

**ఆర్మూర్, ఆగస్టు 1 (జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణంలోని సుప్రసిద్ధ ప్రాచీన క్షేత్రం శ్రీ జంబి హనుమాన్ దేవస్థానంలో నూతన కార్యనిర్వహణ అధికారిగా (ఈవో) కులకర్ణి రఘునాథ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈవోగా పనిచేసిన నాయకపు రాములు బదిలీ కావడంతో ఆయన స్థానంలో రఘునాథ్‌ను నియమించారు. ఇంతకుముందు జాన్కంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన కులకర్ణి రఘునాథ్, తాజాగా జంబి హనుమాన్ దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు రేగుళ్ల సత్యనారాయణ, దొండి రమణ శాలువా కప్పి నూతన ఈవోను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నూతల నారాయణ, జింగిడి భోజన్న, చిట్యాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు1 (జనం సాక్షి)**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్ మండలం అశోక్ గార్డెన్‌లో శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు శ్రీ ఏలే మల్లికార్జున్ పాల్గొని ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని, ప్రజల విశ్వాసాన్ని మరింతగా పొందాలని ఆకాంక్షించారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, శాంతి–సమృద్ధులతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ముచ్కూర్ గ్రామ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన నిర్మాణానికి ప్రవాస భారతీయుల 5.71 లక్షల విరాళం

**భీంగల్ రూరల్,ఆగష్టు 1(జనంసాక్షి)**
భీంగల్ మండలంలోని ముచ్కూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నిర్మించడం జరుగుతుంది. ఈ ఆలయ నిర్మాణానికి యు.ఏ.ఈ లో నివసిస్తున్న ప్రవాస భారతీయులు ఒరగంటి మధు, నాందేడ్ ప్రవీణ్ కలిసి అక్షరాల 5,71,000/- రూపాయల భారీ విరాళాన్ని గ్రామ మాజీ ఉప సర్పంచ్ భూమేశ్వర్, వీడీసీ అధ్యక్షుడు రాజు చేతుల మీదుగా ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ భూమేశ్వర్ మాట్లాడుతూ, వీరు అందించిన విరాళం ఆలయ నిర్మాణానికి ఎంతో ఉపయోగపడుతుందని, అలాగే గ్రామస్థుల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం దాతృత్వాన్ని చాటుకున్న ప్రవాస భారతీయులు మధు,ప్రవీణ్ లకు గ్రామస్థులు, నాయకులు,వీడీసీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,వీడీసీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణలో బీఎల్ఏలు కీలక పాత్ర పోషించాలి

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్

### సిరికొండలో ఎస్ఐఆర్ అభియాన్‌లో భాగంగా బీఎల్ఏల సమావేశం నిర్వహణ

**సిరికొండ, ఆగస్టు 1 (జనంసాక్షి):**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సిరికొండ మండల కేంద్రంలో శనివారం ఎస్ఐఆర్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీఎల్ఏల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ జిల్లా నాయకులు కర్క గంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, తప్పులు లేకుండా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియలో సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్, మండల అధ్యక్షుడు గుర్రం సంజీవరెడ్డి, జిల్లా నాయకులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి గంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మలోత్ రాజేందర్, యువ మోర్చా అధ్యక్షుడు మధు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ప్రభాకర్, రంజిత్ రెడ్డి, గోపి, మండల కార్యదర్శులు సుమన్, శ్రీనివాస్, నరేశ్, ఈ. రమేష్, బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఆల్ఫోర్స్ లో అలరించిన బోనాలు

**ఆర్మూర్,ఆగస్టు 1(జనంసాక్షి):**
పట్టణ విద్యానగర్ లోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగాఅల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై అమ్మవారి ముందు జ్యోతి ప్రజల చేసి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ పోటీల్లో అగ్రగామిగా నిలిచిన వారికి బహుమతులను అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను చదివితేనే ఉన్నత శిఖరాలకు చేరుతారన్నారు. విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులు అత్యున్నత స్థానాలకు ఎదిగారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చిన్నారుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలోఅల్ఫోర్స్ పాఠశాల ప్రదానోపాధ్యాయులు నర్సింహారెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ సోనీ,శంకర్, నవీన్, శివాని, నవత,ప్రియాంక విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న కరెంటు పోల్ ల పునరుద్ధరణ..







**గాంధారి జనం సాక్షి**
గాంధారి మండలంలోని కై తండా గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు మధ్యలో చెరువు కట్టపై 11 కేవి విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. అయితే పూర్తిగా కరెంటు సరఫరా నిలిపివేసి విద్యుత్ స్తంభాలకు పునరీకరణ చేపట్టారు. విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో కాయితీ తండాలో విద్యుత్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఉప సర్పంచ్ వెంకటరావు డి ఈ మల్లేశ్వర్ దృష్టికి తీసుకెళ్లడంతో స్థానిక అయ్యే లైన్మెన్ లు కలిసి కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తమ తండాకు విద్యుత్ సరఫరా మరమ్మతు పనులు చేయించినందుకు ఏ ఈ లైన్ మెన్ కు తండవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం

## గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని పనులు చేపడతాం

## సర్పంచ్ మోరే స్వరూప

**శంకరపట్నం ఆగస్టు1 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ మోరే స్వరూప తెలిపారు. గ్రామాభివృద్ధి, చేపట్టిన పనులు, భవిష్యత్ కార్యాచరణపై ఆమె జనం సాక్షితో ప్రత్యేకంగా మాట్లాడారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకంతో సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుంచి అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తున్నామని చెప్పారు. గత ఎనిమిది నెలల్లో గ్రామపంచాయతీకి వచ్చిన నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, పారిశుధ్య పనులను చేపట్టామని వివరించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి కాలనీ అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.
ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, చెత్త తొలగింపు, దోమల నివారణ చర్యలతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని కోరారు. గ్రామంలోని పలు కాలనీల్లో ఇంకా సీసీ రోడ్ల అవసరం ఉందని గుర్తించామని, రానున్న రోజుల్లో గ్రామానికి వచ్చే నిధులతో మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామ ప్రధాన రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామని, ఈ పనులు పూర్తయితే రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. లింగాపూర్ నుంచి హుజూరాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి రహదారి నిర్మాణం ఎంతో అవసరమని పేర్కొన్న సర్పంచ్, ఈ సమస్యను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే, ఎంపీల దృష్టికి




తీసుకెళ్లి రహదారి మంజూరు కోసం కృషి చేస్తానని చెప్పారు. రహదారి నిర్మాణం జరిగితే రెండు ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ, వ్యాపార రంగాలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా ఎన్నికైన తాను సేవా భావంతో పనిచేస్తానని, అభివృద్ధే తన తొలి కర్తవ్యమని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి లింగాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ మోరే స్వరూప తెలిపారు.

# జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ

## చాటిన తేజాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు

**తేజాస్ జూనియర్ కళాశాల చైర్మన్ సిహెచ్ సతీష్ రావు..**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 01 (జనంసాక్షి) :**
కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రీజినల్ స్పోర్ట్స్ స్కూల్, కరీంనగర్ వేదికగా నిర్వహించిన జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో తేజాస్ జూనియర్ కళాశాల, కొత్తపల్లి, కరీంనగర్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాలలో పతకాలు సాధించి కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారని కళాశాల చైర్మన్ సిహెచ్ సతీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా తేజాస్ జూనియర్ కళాశాల చైర్మన్ సిహెచ్ సతీష్ రావు మాట్లాడుతూ... మా కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో వివిధ స్థానాలు సాధించి, రాష్ట్రస్థాయిలో ఆటలు ఆడడానికి వెళ్లుచున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. అండర్ -18 జావెలిన్ త్రో లో సి.హెచ్. భీమేష్ ప్రథమ స్థానం (41.25 మీటర్ల రికార్డు త్రో), 100 మీటర్ల పరుగు) లో జి. రేవంత్ ప్రథమ స్థానం, 200 మీటర్ల పరుగలో సి.హెచ్. అభిషేక్ తృతీయ స్థానం, 1000 మీటర్ల పరుగులో బి. సిద్దు తృతీయ స్థానం, షాట్‌పుట్ లో బి. నాగరాజు ప్రథమ స్థానం, జె. సాయి కృష్ణ ద్వితీయ స్థానం, డిస్కస్ త్రో బి. నాగరాజు ద్వితీయ స్థానం, జె. సాయి కృష్ణ తృతీయ స్థానాలలో గెలుపొందారు.

**రాష్ట్ర స్థాయికి ఎంపిక..**
జిల్లా స్థాయిలో ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన




పై విద్యార్థులందరూ 2026 ఆగస్టు 07న హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కరీంనగర్ జిల్లా తరఫున ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తేజస్ జూనియర్ కళాశాల చైర్మన్ సి.హెచ్. సతీష్ రావు విద్యార్థులను, వారికి శిక్షణ అందించిన పీఈటీలు, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ విజయాలు కళాశాలలో అందిస్తున్న క్రమశిక్షణతో కూడిన శిక్షణకు నిదర్శనమని, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. “క్రమశిక్షణ, కృషి, పట్టుదల ఉంటే విజయం తప్పకుండా సొంతమవుతుంది. రాష్ట్ర స్థాయిలో కూడా తేజస్ జెండాను రెపరెపలాడించాలని చైర్మన్ సి.హెచ్. సతీష్ రావు పేర్కొన్నారు. తేజస్ జూనియర్ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర స్థాయి పోటీలలో విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

# ధర్పల్లి టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సంకు రమేష్

**జనం సాక్షి ధర్పల్లి ఆగస్టు 1**
ధర్పల్లి టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా సంకు రమేష్ శనివారం నియమితులయ్యారు ఈ సందర్భంగా సంకు రమేష్ మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా భూపతి రెడ్డి గారు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ధర్పల్లి లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాదె నరేష్ డిసిసి ఉపాధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ నాయకులు మనోహర్ రెడ్డి మంగిత్యా చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇందుర్తి గంజాయి కేసులో మరో ఇద్దరు అరెస్ట్..

**చిగురుమామిడి ఆగస్ట్ 1(జనంసాక్షి):**
మండలంలోని ఇందుర్తి గ్రామంలో సంచలనం సృష్టించిన గంజాయి కేసును పోలీసులు త్వరగానే ఛేదించారు. చిరుమామిడి పోలీస్టేషన్ ల్లో నమోదైన ఇందుర్తి గంజాయి కేసులో ప్రధాన నిందితులు అయిన కొండాపూర్ గ్రామానికి చెందిన తోడేటి శ్రీనివాస్,పోతారం గ్రామానికి చెందిన మల్లం సదానందం అనే వ్యక్తులను తిమ్మాపూర్ సిఐ రమేష్, చిగురు మామిడి ఎస్సై జగదీశ్వర్ ఆధ్వర్యంలో అరెస్టు చేసి నిధితులను కోర్టు ముందు హాజరు పరిచినట్లు శనివారం మీడియాకు వివరించారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తరించాలి

రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి మండలంలో గత ఏడాది సాగైన పంటలు, ఈ ఏడాది సాగు ప్రతిపాదనలు, ఆరుతడి పంటల విస్తీర్ణం పై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. కందులు, పెసలు, సన్‌ఫ్లవర్, కూరగాయలు, పూల సాగు, పప్పుధాన్యాలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును పెంచేలా రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.
గ్రామాల వారీగా ఆరుతడి, ప్రత్యామ్నాయ, సేంద్రీయ పంటల సాగుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, డీఆర్‌డీఓ, జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్ కుమార్, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవోలు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో గల్లీగల్లీని అభివృద్ధి చేస్తా..

అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రెయిన్ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ లతోపాటు స్థానిక కార్పొరేటర్ కర్ర పద్మ అనిల్ తో కలిసి కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ నిధుల్లో రూ.80 లక్షలు యూఐడీఎఫ్ నిధులు కాగా, మిగిలిన రూ.20 లక్షలు మున్సిపల్ సాధారణ ఫండ్ కు సంబంధించినవి. అనంతరం 19వ డివిజన్ లోని రేకుర్తి ముదిరాజ్ కాలనీకి వెళ్లిన కేంద్ర మంత్రి రూ.40 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, పైప్ లైన్ పనులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. అట్లాగే లక్ష్మీ నరసింహ కాలనీలో రూ.57 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, పైప్ లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. అక్కడి నుండి మొగ్దుంపూర్ వెళ్లిన కేంద్ర మంత్రి రూ.10 లక్షల జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మించిన మహిళాశక్తి ధరణి గ్రామైఖ్య సంఘ భవనాన్ని స్థానిక సర్పంచ్ శివకుమార్ తో కలిసి ప్రారంభించారు. అట్లాగే రూ.15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రెయిన్ ను ప్రారంభించారు. అంతకుముందు చింతకుంట వెళ్లిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అంబేద్కర్ భవన్ సమీపంలో నిర్వహించిన “వన మహోత్సవం 2026”లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కు అధికారులతోపాటు మహిళలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి స్వయంగా మొక్కలను నాటారు. మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్, అధికారులు సైతం మొక్కలు నాటారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే స్మార్ట్ సిటీ కింద 900 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దినమని, ఇవిగాకుండా అమ్రుత్ 1, 2 కింద 279 కోట్ల రూపాయలు ఖర్చు చేసినమని, అట్లాగే అర్బన్ డెవలప్ మెంట్ ఫండ్ కింద రూ.50 కోట్లు వచ్చినయ్, వాటితో గల్లీల్లో రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినమని, తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం కేంద్రమే పూర్తిగా 156 కోట్లను మంజూరు చేసిందని, శరవేగంగా పనులు జరుగుతున్నాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ ను సద్వినియోగం చేసుకోవాలి

## ◆ సుందరగిరిలో మార్కెట్ ను ప్రారంభించిన సర్పంచ్ జంగా శిరీష రెడ్డి

చిగురుమామిడి **(జనంసాక్షి):**
గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్ష అయినా కూరగాయల మార్కెట్ ను శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు శనివారం గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి,పాలకవర్గం సభ్యులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి ఈ మార్కెట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులకు తాజా కూరగాయలు ఒకే చోట,అందుబాటు ధరల్లోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ మార్కెట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై దూరప్రాంతాలకు వెళ్లే పనిలేకుండా గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. వ్యాపారులకు, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. స్థానిక మార్కెట్ వల్ల గ్రామస్థులకు రవాణా ఖర్చులు,సమయం ఆదా అవుతాయని తెలిపారు. నూతన మార్కెట్ ప్రారంభం పట్ల గ్రామ ప్రజలు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు,వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి గొల్లోని సంపత్, ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతీదేవి,వార్డు సభ్యులు పెసరి ప్రమీల శ్రీనివాస్,మంథన ప్రియాంక మహేందర్,ఎనగందుల రాజేశ్వరి లక్ష్మణ్,శ్రీమూర్తి శ్రీనివాస్,పెసరు రాధాకృష్ణ,కవాటి మంజుల అనిల్,వంతడుపుల దిలీప్ కుమార్,న్యాయవాది బాకం సంపత్,వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వర్షాభావాన్ని రాజకీయాలకు వాడుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నించింది : కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి"

◆"శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్ మానేరు ప్రాజెక్టులే రైతులకు వరప్రదాయినులు

◆మేడిగడ్డపై బీఆర్ఎస్‌ను విమర్శించిన మాజీ సుడా చైర్మన్"




కరీంనగర్ బ్యూరో ఆగస్టు 01 (జనంసాక్షి) : ఆనాడైన, ఈనాడైన కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిడ్ మానేరు ప్రాజెక్టు వల్లనే నీళ్లు వస్తున్నాయన్న విషయం మరొక సారి రుజువైందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ముఖరంపుర లోని మాజీ సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... వర్షాభావ పరిస్థితులను ఆసరా చేసుకొని మేడిగడ్డ నుండి నీళ్లు పంపు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి కేటీఆర్, హరీష్ రావు అనేక ప్రయత్నాలు చేశారని, కమీషన్ల కక్కుర్తి తోటి కుంగిన మేడిగడ్డ బ్యారేజీ మచ్చను ప్రజల దృష్టి మళ్లించడానికి కుట్ర చేశారని విమర్శించారు. ప్రపంచమంతా ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలనను చూసి వరుణ దేవుడు మంచి వర్షాలు కురిపిస్తున్నాడని, అన్ని ప్రాజెక్టులు నిండుతున్నాయని లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన మేడిగడ్డ బ్యారేజీ ఆనాడైనా, ఈనాడైనా పనికి రాలేదని అన్నారు. మానేరు డ్యాంలో నీళ్లు లేవని స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఫుట్ బాల్, క్రికెట్ ఆడి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ప్రతి సంవత్సరం జూన్, జూలై నెలలో 7 టీఎంసి లే ఉన్నాయని అధికారిక లెక్కలు చూపిస్తే తోక ముడిసారని కొద్ది రోజుల్లో మిడ్ మానేరు డ్యామ్ నుండి లోయర్ మానేరు డ్యామ్ లోకి నీటిని విడుదల చేయడం జరుగుతుందని, నిండిన డ్యాంలో ఈత కొట్టడానికి గంగుల సిద్ధంగా ఉండాలని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హాయంలో జరిగిన స్మార్ట్ సిటీ పనులు అవినీతిమయంగా, అశాస్త్రీయంగా జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీగా ఆరోజు మేము మొత్తుకుంటే గంగుల పట్టించుకోలేదని ఈ రోజు ఇద్దరు మాజీ మేయర్లు దానిని ధృవీకరిస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. ఆనాడు ఇందిరా చౌక్ సుందరీకరణకు కోటి ఎనభై లక్షలు వెచ్చిస్తే మేము అధికారంలోకి వచ్చిన తర్వాత యూనివర్సిటీ ముందున్న జ్యోతిబా పూలే చౌక్ సుందరీకరణ పద్దెనిమిది లక్షలతో చేశామని గుర్తు చేశారు. భగత్ నగర్ లో స్వంత అల్లుడు, మనుమడు దొంగతనానికి పాల్పడితే కూడా గంగుల కరీంనగర్లో ఏమో జరుగుతుందని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, మూడు రోజులలో పోలీసులు నిందుతులను పట్టుకున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బ్రహ్మాండగా ప్రజాపాలన కొనసాగుతోందని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సంతృప్తితో ఉన్నారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అంతగా రంది పడవలసిన అవసరం లేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, గుడిపాటి రమణారెడ్డి, తోట అంజయ్య, బషీర్, భారీ, మాసుం ఖాన్, ఇమ్రాన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.




## బాపూనగర్‌మన ఊరు, మన భద్రత, మన బాధ్యత

ఎడపల్లి, జూలై 31 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండలం బాపూనగర్ గ్రామంలో శనివారం పోలీసుల ఆధ్వర్యంలో మన ఊరు, మన భద్రత, మన బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులతో పాటు సర్పంచ్ నగునూరి అనురాధ శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య..లీడర్షిప్ స్కిల్స్ ముఖ్యమే..

◆భవిష్యత్ నాయకులను తయారుచేసే బాధ్యత పాఠశాలలదే ..

◆ఆపిల్స్ కిడ్ ప్రిన్సిపల్ సునీత..




గోదావరిఖని, జనంసాక్షి : స్థానిక కళ్యాణ్ నగర్ లోని శ్రీ ఆపిల్ కిడ్స్ లో జరిగిన లీడర్ షిప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్కూల్ ఫౌండర్ గాలి రవి, ప్రిన్సిపాల్ గాలి సునిత హాజరై విద్యార్థులకు లీడర్షిప్ బ్యాడ్జీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే పాఠాలతో పాటు పర్సనాలిటీ డెవలప్మెంట్, విద్యార్థుల్లో నాయకత్వం పెంచే కొత్త విధానాలు భవిష్యత్తులో ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా విధానం కేవలం పరీక్షలు, ర్యాంకులకే పరిమితం అవుతోంది. కానీ ఉద్యోగాల్లో, సమాజంలో రాణించాలంటే కమ్యూనికేషన్, టీం వర్క్, సమస్యలను పరిష్కరించడం, నిర్ణయాలు తీసుకోవడం లాంటి నాయకత్వ లక్షణాలు కూడా అవసరమన్నారు. పాఠశాలలు, కళాశాలలు క్లబ్‌లు, డిబేట్స్, సోషల్ సర్వీస్, స్టూడెంట్ కౌన్సిల్ ద్వారా చిన్నప్పటి నుండే ఈ స్కిల్స్ నేర్పించాలి. తల్లిదండ్రులు కూడా పిల్లలకు బాధ్యతలు అప్పగించి ఆత్మవిశ్వాసం పెంచాలని ప్రిన్సిపల్ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ తోపాటు ఉపాధ్యాయునిలు,పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం..

◆తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు

ఆగస్టు 1-7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు

◆ గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్న

మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ: జిల్లా సంక్షేమ అధికారిణి ప్రసన్న



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 1( జనంసాక్షి) ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లి వారోత్సవాలను మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రసన్న ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సంవత్సరం తల్లి పాల వారోత్సవాల యొక్క నేపథ్యం " "స్థిరమైన జీవితం ప్రారంభానికి తల్లిపాలు ఫలితాలనిస్తున్న చర్యలను మరింత బలోపేతం చేయడం" తో తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, పాలిచ్చే తల్లులకు అవసరమైన మద్దతు అందించడం, అనుబంధ పోషకాహార పద్ధతులను మెరుగు పరచడం, గృహ సందర్శన ద్వారా అవగాహన వంటి కార్యక్రమాలను అన్నీ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రసవం అయిన వెంటనే పసుపు రంగులో వచ్చే ముర్రు పాలు అత్యంత పుష్టికరమైనవని బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు మాత్రమే పట్టే విధంగా కుటుంబ సభ్యులు బాధ్యత తెసుకోవాలని, బిడ్డ వయసు 6 నెలలు వచ్చే వరకు కేవలం తల్లి పాలే పట్టాలని, తల్లి పాలు బిడ్డకు మొదటి టీకా అని, తల్లి పాలు బిడ్డను విరేచనాలు, న్యుమోనియా వంటి వ్యాధుల నుండి కాపాడతాయి అని, బిడ్డకు తల్లి పాలు తాగించడం వల్ల తల్లులకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని అలాగే తల్లి బిడ్డల మధ్య ప్రేమ అప్యాయత పెరుగుతాయి అని అనేక అంశాల గురించి గర్భిణీ, బాలింతలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

### పరామర్శ..



ఆర్మూర్,ఆగస్టు 1(జనంసాక్షి): ఆర్మూర్ పట్టణానికి చెందిన మాజీ సర్వ సమాజ్ అధ్యక్షుడు ఆకుల రాజు తండ్రి ఇటీవల అకాల మరణం చెందారు. శనివారం అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్,సభ్యులతో కలిసి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట ఫౌండేషన్ వైస్ చైర్మన్ చెపూర్ గణేష్, సభ్యులు షేర్ ఒడ్డెన్న,వజ్ర ఒడ్డెన్న,నరేష్, లింగం,భాస్కర్,సన్నీ,మణిదీప్ పాల్గొన్నారు.



## రామగిరిలో పారిశ్రామిక అభివృద్ధికి వేగం

మంత్రి పర్యటన నేపథ్యంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏరియా ను పరిశీలించిన కలెక్టర్

రామగిరి, జనంసాక్షి: పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మేడిపల్లి?రామగిరి ఖిల్లా ప్రాంతంలో ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం పరిశీలించారు. ఆగస్టు 3న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బహుళ పరిశ్రమల ప్రతినిధులతో ఈ ప్రాంతాన్ని సందర్శించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను సమీక్షించారు.రామగిరి ఖిల్లా ప్రాంతంలో సుమారు 250 ఎకరాల ప్రభుత్వ, పట్టా భూములను తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో భూసేకరణ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుకూల అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. మంత్రి పర్యటన విజయవంతం కావడానికి అవసరమైన ఏర్పాట్లు, రహదారులు, స్థల పరిశుభ్రత, సందర్శన మార్గం తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ పరిశీలనలో సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, ఆర్డీఓ కాసబోయిన సురేష్, తహసీల్దార్ వర్కంది సుమన్, డీఎల్‌పీఓ మారుపట్ల కొమురయ్య, ఎంపీఓ మూల సమ్మిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పవన్ కుమార్, చీఫ్ ఇంజనీర్ నరేందర్ రెడ్డి, జోనల్ మేనేజర్ మహేశ్వర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు సృజన్ కుమార్, రెహమాన్, ఆర్‌ఐ కె. మహేష్, సెక్రటరీ గంగుల సంతోష్, జీపీఓ పేరుక వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, కండె పోశం, బోగే సతీష్, పబ్బ మొగిలి, తన్నీరు ప్రదీప్, పీట్ల శేఖర్, బోగే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో

## ఇరువర్గాల పై కేసు నమోదు

వీణవంక ఆగస్టు 1 (జనం సాక్షి) వీణవంక మండలంలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన గెల్లు శ్రీనివాస్,అదే గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ లు ఇరువర్గాల తల్లి తండ్రులు అన్నదమ్ములు కాగా సర్పంచ్ పెద్దనాన్న కుమారుడు శ్రీనివాస్ అతని భార్య రజితలు తమకున్న వ్యవసాయ భూమిని ఇతరులకు కౌలుకు ఇచ్చారు.శనివారం కౌలు చేసే వ్యక్తులను భూమిని సాగుచేయకుండా అడ్డుకొంటున్నాడని వెళ్లగా,మాకు పూర్తి వ్యవసాయ భూమి భూ హక్కులు కల్గి ఉన్న మాపై దాడి చేసి గాయపరిచాడని పత్రిక విలేకర్ల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాకుండా దాడి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు గెల్లు శ్రీనివాస్ రజితలు తెలిపారు.అంతేకాకుండా సర్పంచ్ శ్రీనివాస్ నాకు అందులోని భూమి వాటా రావాలని నిలదీయగా వారే నా పై దాడి చేయడము జరిగిందని పోలీస్ స్టేషన్ లో ఇరువర్గాలు ఒకరి పైన ఒకరు ఫిర్యాదు చేయగా,ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

# ర్యాగింగ్ పాల్పడితే చట్ట పరమైన చర్యలు

## మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మల్లాది అపర్ణ

**మంథని, ఆగష్టు 01, (జనంసాక్షి) :**
ర్యాగింగ్ కు పాల్పడిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన శిక్షలు అమలులో వున్నాయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది తెలిపారు. శనివారం మండల న్యాయ సేవ సమితి ఆధ్వర్యంలో జేఎన్టీయు మంథని, ఇంజనీరింగ్ కళాశాల లో ర్యాగింగ్ పై న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యుజిసి మార్గదర్శక ప్రకారం విద్య సంస్థలలో ర్యాగింగ్ వ్యతిరేక చట్టాలతో పాటు, అనేక మార్గదర్శకాలు అమలులో ఉన్నాయని, ఎవరేని వ్యక్తులు తోటి విద్యార్థుల పై కళాశాల ప్రాంగణంలో, బయట ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన శిక్ష లు పడతాయని, ర్యాగింగ్ అనైతిక చర్య,అమానవీయం అని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి లో ఇలాంటి చర్య లకు అవకాశం లేదని సత్ప్రవర్తనతో చట్ట బద్ధంగా మెసలుకోవాలని కోరారు,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ.. ర్యాగింగ్ పాశ్చాత్య సంస్కృతని,మనం చట్ట బద్ధమైన పౌరులుగా ఇతరుల హక్కులకు బంగం వాటిల్ల కుండా జాగ్రత్త గా ఉండాలని,మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఆర సుదా రాణి, ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి అనురాధ, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్, న్యాయ వాదులు శశిభూషణ్ కాచె,నూనేటి ఆంజనేయులు, సి.ఐ.బుద్దే స్వామి, ఏస్.ఐ.టి.శ్రీనివాస్, హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సువర్ణ ప్రనీత్, జె.ఎన్టీ ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





## నాయిని బ్రాహ్మణ ఆధ్వర్యంలో ఘనంగా మహంకాళి అమ్మ బోనాల పండుగ

**అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్..**

**గంభీరావుపేట, ఆగస్టు 1 జనం సాక్షి;**
గంభీరావుపేట మండలంలో నాయిని బ్రాహ్మణ ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక హారతులు, మంగళవాయిద్యాల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు.

## పాఠశాలలను సందర్శన జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్

బోధన్, జూలై 31 ( జనంసాక్షి ) :
బోధన్ మండలం మినార్ పల్లి, సంగం, భవానీపేట్ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈ మేరకు పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని, మంచి ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషోర్ నాయక్, ఎంపీఓ యెల్ల వేణు, సర్పంచులు మూడ్ పద్మ తారాచంద్, ఆరిఫ్ పటేల్, నాగేంద్ర వెంకటేశ్వర్ రావ్, కార్యదర్శులు గైక్వాడ్ రేఖ, పి సాయిలు, గున్నాల రాధా రాణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## జులైలో లక్ష్యానికి మించి బొగ్గు ఉత్పత్తి ఆర్జీ-2 జీఎం తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్..

యైటింక్లైన్ కాలనీ, ఆగస్టు 1:
సింగరేణి ఆర్జీ–2 ఏరియా జులై నెలలో నిర్దేశించిన లక్ష్యానికి మించి బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్‌లో విశేష పురోగతి సాధించిందని ఆర్జీ–2 జనరల్ మేనేజర్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ తెలిపారు.శనివారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, జులై 2026 నెలకు నిర్దేశించిన 6,00,500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 7,62,275 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు వెల్లడించారు. అలాగే జులై నెలలో 7,61,699 టన్నుల నెట్ బొగ్గు డిస్పాచ్ చేయడంతో పాటు 136 రేకుల ద్వారా బొగ్గు రవాణా పూర్తి చేసినట్లు తెలిపారు.2026?27 ప్రోగ్రెసివ్ ఇయర్‌లో ఇప్పటివరకు మొత్తం 27,63,666 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామని, ఇది నిర్దేశిత లక్ష్యంతో పోలిస్తే 104 శాతం పురోగతిగా ఉందన్నారు. అదే విధంగా 33,08,015 టన్నుల నెట్ డిస్పాచ్ చేసి 612 రేకుల ద్వారా బొగ్గు రవాణా పూర్తి చేసినట్లు వివరించారు. సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ సాధించాలని ఉద్యోగులకు సూచించిన జీఎం, ముఖ్యంగా వర్షాకాలంలో అప్రమత్తంగా ఉంటూ అన్ని భద్రతా జాగ్రత్తలు పాటించాలని పిలుపునిచ్చారు.

## కల్వచర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభ నిర్వహణ



**రామగిరి ఆగస్టు 1 జనంసాక్షి,**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభకు సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి అధ్యక్షత వహించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రజలతో చర్చించి వారి సూచనలు,అభిప్రాయాలను స్వీకరించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చి, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించే దిశగా తీర్మానాలు చేశారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ఈ సందర్భంగా కోరారు. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ కస్ప మహేందర్,కార్యదర్శి ప్రదీప్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు, లైన్ మెన్ ఆకుల శ్రీనివాస్,ప్రాథమిక ఆరోగ్య శాఖా డా దేవేందర్,అగ్రికల్చర్ ఏ ఈ అరవింద్ పాల్గొన్నారు.

# సాలూర క్యాంపు వద్ద రోడ్డు ప్రమాదం-యువకుడు మృతి

**బోధన్, జూలై 31 ( జనంసాక్షి ) :**
సాలూరు మండలం సాలూర క్యాంపు గ్రామంలో గత రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ రాజ శేఖర్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని బిలోలి తాలూకా కార్ల గ్రామానికి చెందిన షేక్ అహ్మద్ ( 30 ) అనే యువకుడు తన స్నేహితుడు పింజారి ఇర్ఫాన్ ( 22 ) యువకుడితో కలసి బోధన్ లో జరుగుతున్న ఉర్సు ఉత్సవాలలో పాల్గొని తిరిగి అతని బైక్ పై ఇంటికి వెళ్తుండగా సాలూర క్యాంపు సమీపంలో ఎదురుగ వస్తున్నా మరొక బైక్ ఢీ కొట్టగా తీవ్ర గాయలు కాగా బిలోలి ఆస్పత్రి కి తరలించగా మరణించడం జరిగిందన్నారు. కాగా ఇర్ఫాన్ తీవ్ర గాయలతో షాంబాజీ నగర్ లో చికిత్స పొందుతున్నాడని, మృతుడి సోదరుడు షేక్ చాంద్ పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ రాజ శేఖర్ వివరించారు.



## మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆషాడ బోనాలు గోరింటాకు వేడుకలు

**మల్లాపూర్, ఆగస్టు 01 (జనంసాక్షి)**
మల్లాపూర్ మండలంలోని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఆషాడ మాసం సందర్భంగా బోనాలు గోరింటాకు వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వేషాధారణలో ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా బోనాల పండుగ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు తుంగూరి సురేష్, సుంచుల నరసయ్య, శివరాం ,విష్ణు, రమేష్ ,సాజిద్ విక్రం ,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

